# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మంగళవారం 07 మే 2024 పేజీలు 12

గుంటూరు పల్నాడు




వైసీపీ ప్రభుత్వం వస్తే ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు నేరుగా లంచాలు, వివక్షత,పక్షపాతం లేకుండా అందుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాచర్లలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు పార్టీల మధ్య కాదని పేదవాడికి పెత్తం దారులకు మధ్య జరుగుతున్న యుద్ధం అని అన్నారు.

.. 3లో

## వైసీపీకి ఓటు వేస్తే పథకాలు ఇంటికే..

# జనసంద్రమైన మాచర్ల

## ఏపీ నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీశ్‌కుమార్ గుప్తా

- ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా 1992 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన హరీశ్‌కుమార్ గుప్తాను ఎన్నికల సంఘం నియమించింది....
- ఏపీ నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీశ్‌కుమార్ గుప్తా



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా 1992 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన హరీశ్‌కుమార్ గుప్తాను ఎన్నికల సంఘం నియమించింది. తక్షణమే విధుల్లో చేరాలని ఆదేశించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయాల్సింది గా సీఎస్ జవహర్‌రెడ్డికి సమాచారం అందించింది. దీంతో సోమవారం మధ్యాహ్నం ఆయన డీజీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఏపీ డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌పై ఆదివారం కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) బదిలీ వేటు వేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నూతన డీజీపీ పోస్టులో నియమించేందుకు ముగ్గురు పేర్లతో కూడిన ప్యానెల్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఈసీకి పంపింది. సీనియార్టీ జాబితాలో ఉన్న ఐపీఎస్ అధికారులు ద్వారకా తిరుమలరావు (ఆర్టీసీ ఎండీ ), మాదిరెడ్డి ప్రతాప్, హరీశ్‌కుమార్ గుప్తా పేర్లను సిఫార్సు చేయగా హరీశ్‌కుమార్ గుప్తాను ఈసీ ఎంపిక చేసింది.

## అయోమయంలో వాలంటీర్ వ్యవస్థ

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** సార్వత్రిక ఎన్నికల సమరం సమీపిస్తున్న తరుణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక వాలంటీర్ వ్యవస్థలో అయోమయ పరిస్థితి నెలకొంది. ఎన్నికల షెడ్యూల్ కు ముందు నుండే ఎంఎల్ఓలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా ప్రాంత ఎమ్మెల్యేలు వాలంటీర్ వ్యవస్థ స్వచ్ఛందంగా రాజీనామా చేసి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలంటూ ఒత్తిళ్లు తీసుకురావడం జరిగింది. అందుకు అనుగుణంగా ఇప్పటికే కొందరు వాలంటీర్లు పలు కారణాల నెపంతో, తమ వాలంటీర్ విధులకు రాజీనామా చేశారు. అయితే ఎన్నికల తేదీ దగ్గరికి వస్తున్న కొద్ది కొన్ని ప్రాంతాలలోని నాయకులు రాజీనామా చేసిన వాలంటీర్లకు నగదును అందజేసి, పార్టీ గెలుపుకి కృషి చేసే విధంగా అడుగులు ముందుకు వేశారు. మరికొన్ని ప్రాంతాలలో నాయకులు వాలంటీర్లతో సమావేశాలను ఏర్పాటు చేసి, 35 సంవత్సరముల లోపు ఉన్నవారు మాత్రమే రాజీనామా చేసి పార్టీ గెలుపుకి కృషి చేయాలని, 35 సంవత్సరాలు దాటిన వారు వాలంటీర్లుగా కొనసాగాలంటూ సూచనలు చేస్తుండటంతో వాలంటీర్ వ్యవస్థ గందరగోళంలో ఉంది. ఇందుకు ఉదాహరణగా ఇటీవల ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నియోజకవర్గంలోని (రాజీనామా చేసిన, కొనసాగుతున్న) వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి తప్పనిసరిగా




హాజరు కావాలని, ఈ సమావేశంలో నగదు అందజేయడం జరుగుతుందని, సంబంధిత వ్యక్తులతో, నాయకులతో, ఎంఎల్ఓలతో వాలంటీర్లకు సమాచారాన్ని చేరవేసి, సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా వాలంటీర్లకు ఆదేశాలను జారీ చేయడం జరిగింది. సమావేశంలో భాగంగా ప్రతిపక్ష నాయకులను దూషించటం తోటే సమావేశం పూర్తిస్థాయిలో కొనసాగడం,

మిగతా 3లో

## డాక్టర్ అమరేంద్ర దంపతులకు సత్కారం



తెనాలి,మేజర్ న్యూస్: పట్టణంలో సామాన్యులకు కూడా తక్కువ రుసుముతో మెరుగైన వైద్యం అందిస్తున్న డాక్టర్ జె.అమరేంద్ర దంపతులు అభినందనీయులని అబ్రహాంజాషువా సాహితీ పీఠం కన్వీనర్,సీనియర్ పాత్రికేయులు నూతక్కి అచ్యుతాచారి పేర్కొన్నారు.పట్టణంలోని విజయ నర్సింగ్ ఆసుపత్రి వైద్యులైన అమరేంద్ర దంపతులను పాత్రికేయులు అచ్యుతాచారి శాలువాతో సోమవారం సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ రుసుముతో నిరు పేదలకు డాక్టర్ అమరేంద్ర,డాక్టర్ సంయుక్త తన వంతు వైద్యాన్ని అందించడం అభినందనీయమని, తల్లి విజయలక్ష్మీ వైద్య వృత్తిని వారసత్వంగా తీసుకుని వైద్య రంగాన్ని ఎంచుకున్నారమన్నారు.మానవీయ విలువలు కలిగి వైద్యాన్ని వ్యాపారంగా కాకుండా సేవ బావంగా భావిస్తున్న అమరేంద్ర దంపతులు ఆదర్శనీయులని అచ్యుతాచారి కొనియాడారు. కార్యక్రమంలో ఎన్. కల్యాణి ఉన్నారు.

## టిడిపిలో చేరిన ముక్కామల సర్పంచ్



తాడికొండ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ముక్కామల గ్రామ సర్పంచ్ చిమట వెంకటేశ్వర్లు అతని కుమారుడు మార్కెట్ యార్డ్ చైర్మన్ చిమట పూర్ణచంద్రరావు, మరో 90 కుటుంబాలు సోమవారం ఎంపీ అభ్యర్థి పి.చం ద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో వీరు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. చంద్రశేఖర్, శ్రావణ్ కుమార్ టిడిపి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ పార్టీలో తమకు విలువ లేకుండా పోయిందని కనుకనే తాము పార్టీని వీడవలసి వచ్చిందని వెంకటేశ్వర్లు, పూర్ణచంద్రరావు తెలిపారు. అధిష్టానం తమను పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించిన తెలుగుదేశం



దుగ్గిరాల, మేజిన్ న్యూస్ : దుగ్గిరాల గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారాన్ని ప్రారంభించారు .ప్రచారంలో పార్టీ కార్యకర్తలు అభిమానులతో ప్రచార హెూరెత్తింది. రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు గుడూరు వెంకటరావు ,మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, కొండపనేని చటర్జీ జంపాల సుబ్బారావు ల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు తెలుగుదేశం పార్టీ జెండాలను చేత పట్టుకుని. ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలంటే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని మంగళగిరి నియోజకవర్గంలో దేశం పార్టీ అభ్యర్థి నారా లోకేష్ ను గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ను అఖండ మెజార్టీతో విజయం చేకూర్చాలని ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమంలో శ్రీనివాస్ ,నాయుడు బాబురావు, నాని, వల్లూరు నరసింహారావు, ఎం .నాయక్ శివ శంకర్ బాబురావు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ కుల సంఘాల మద్దతు టిడిపి, ఎన్ డి ఏ కూటమి కే..!




మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మాదిగ కుల సంఘాలు తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ కూటమి కే సంపూర్ణ మద్దతు ను మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి రమేష్ మాదిగ తెలియ జేశారు. మంగళగిరి నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్ నందు సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రమేష్ మాదిగ మాట్లాడుతూ టిడిపి, ఎన్ డి ఏ కూటమి రాష్ట్ర వ్యాప్తంగా పోటీలో ఉన్న అభ్యర్థులకు, ప్రత్యేకించి మంగళగిరి నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నారా లోకేష్ ను గెలిపించాలని మాదిగ దండోరా మాదిగ కుల సంఘాలకు ఆయన పిలుపుని చ్చారు. ఎస్సీ వర్గీకరణకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మద్దతు తెలియజేశారని అధికా రం రాగానే చేస్తామని చెప్పడం జరిగిందని పొన్నెకంటి రమేష్ మాదిగ తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న వైసిపి ముఖ్యమంత్రి జగన్ ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించడం, ప్రత్యేకించి ఎస్సీలకు కేటాయించిన 27 పథకాలను రద్దుచేసి ఎస్సీలను మోసగించాడని ఆయన విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యను పథకానికి అంబేద్కర్ పేరును తొలగించి జగనన్న విద్యా దీవెన పెట్టడం దళితులను మోసం చేయటమేనని అన్నారు. దళిత నేత కొడమల కుమార్ మాట్లాడుతూ వైసిపి మాదిగలకు తగిన గుర్తింపు ఇవ్వకుండా సామాజిక న్యాయం కూడా చేయటం లేదన్నారు.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఈ ఎన్నికల్లో 15 సీట్లను మాదిగలకు కేటాయించటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మాదిగలకు సముచిత స్థానం కల్పిస్తున్న టిడిపి , ఎన్ డి ఏ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కుమార్ మాదిగ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో దళిత నాయకులు కొలకలూరి జాన్ వెస్లీ, కాకర్లమూడి రమేష్, మాసిపోగు అశోక్ మాదిగ , శుద్ధపల్లి వినోద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# బలిజ, కాపు, ఒంటరి, తెలగలకు జగన్ వెన్నుపోటు



మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ : అయిదేళ్ల కాలం లో సీఎం జగన్మోహన్ రెడ్డి బలిజ, కాపు, ఒంటరి, తెలగలకు వెన్నుపోటు పొడిచారని కాపు జేఏసీ నాయకులు మండిపడ్డారు. సోమవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెన్ భవన్‌లో రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు, రాష్ట్ర కాపు జేఏసీ కన్వీనర్ (ఫోరం ఫర్ బెటర్ ఏపీ) ఆరేటి ప్రకాష్‌లు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వంను అధికారంలోకి తీసు కురావడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిరహిస్తు న్నట్లు చెప్పారు. టీడీపీ ప్రభుత్వం కాపులను ప్రోత్సహిస్తే వైసీపీ తీవ్ర అన్యాయం చేసిందని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నుంచి నేటి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వరకూ బలిజ, కాపు, ఒంటరి, తెలగలకు అన్ని రంగాల్లోనూ అన్యాయం జరిగిందన్నారు. ఆర్థిక, ఉపాధి అవకాశాల్లో తీవ్ర అన్యాయం చేశారని, కాపు రిజర్వేషన్లను సైతం భ్రష్టుపట్టించించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ భ్రష్టు పట్టించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాలో టీడీపీ ప్రభుత్వం కాపులకు అమలు చేసిన 5 శాతం రిజర్వేషన్లనూ రద్దు చేశారని దీని వల్ల 30 వేల మంది ఉద్యోగాలు నష్టపోయారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో 500 కాపు భవనాలు మంజూరు చేస్తే నిధులు ఇవ్వకుం డా ఆపేయడం దుర్మార్గమన్నారు. కాపు నేస్తం 65 లక్షల మందికి పథకం అమలు కావాల్సి ఉండగా కేవలం 2.35 లక్షల మందికి మాత్రమే పథకం అమలవుతోందన్నారు.కాపులకు ఇంత ద్రోహం చేసిన వైసీపీకి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. వైసీపీ నాయకులు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో రాష్ట్ర ప్రజల భూములు కబ్జా చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నారని ఆరోపించారు. మే 13 వ తేదీన భూముల సరిహద్దు రాళ్లపై వేసిన జగన్ ఫోటోలపై నల్ల రంగు వేయలన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం, చంద్రబాబు నాయక త్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందడం తథ్యమన్నారు. మంగళగిరి నారా లోకేష్ సారథ్యంలో పర్యాటక కేంద్రంగా, ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. వచ్చే ఎన్నికలలో బలిజ, కాపు, ఒంటరి, తెలగలు వైసీపీకి ఓటు వేయద్దని కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన సెంట్రల్ ఆంధ్ర జోనల్ ఇంఛార్జ్ బాడిత శంకర్, కాపు జేఏసీ నాయకులు సిహెచ్ చిట్టిబా బు, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయ సత్య, మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారా వు, జనసేన మం డల అధ్యక్షులు వాసా శ్రీనివాస రావు, మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర ( బాబి) అమరావతి జేఏసీ రైతు నాయ కుడు ఆకుల ఉమామహేశ్వ రరావు, సౌత్ ఇండి యా కాపు వెల్ఫేర్ అసోసి యేషన్ ఉపాధ్యక్షుడు విన్నకోట శ్రీనివాసరావు, జనసేన ఎంటీఎంసీ కార్యదర్శి దాసరి వెంకటేశ్వ రరావు, పిపిసిఎస్ చైర్మన్ పల్నాటి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్య క్షులు అడపా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి కసుకుర్తి కృష్ణ, ఉపాధ్యక్షులు అడపా శ్రీనివాస రావు, తెలుగు మహిళా నాయకురాలు వాసా పద్మావతి, టీడీపీ నాయకులు సుంకర బాబు, రంగిశెట్టి నరసిం హారావు (పెద్దబ్బాయి) లింగినేని శ్రీనివాసరావు, సుంకర పూర్ణచంద్రరావు, లింగినేని రాంబాబు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# భర్తను హత్య చేసిన భార్యా ప్రియుడు అరెస్ట్



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: తమ వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడుతో కలిసి భర్తను హత్య చేసిన భార్యను, ప్రియుడును సోమవారం కొత్తపేట పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం... ప్రకాశం జిల్లా, పుల్లలచెరువు మండలం ఆర్ ఉమ్మడివరం గ్రామానికి చెందిన కుక్కమూడి ప్రేమ్ కుమార్ (35) తన భార్య పిల్లలతో బ్రతుకుతెరువు నిమిత్తం గుంటూరు వచ్చాడు. బుచ్చయ్య తోట ఒకటో లైన్ లో నివాసం ఉంటున్నాడు. అతను మార్కెట్లో పండ్ల వ్యాపారం చేస్తూ ఉండేవాడు. అతని భార్య భారతి లాలాపేట పూల మార్కెట్ సెంటర్ లో సమోసాలు తయారు చేసే పనికి వెళు తూ ఉంటుంది. ఈ క్రమంలో సదరు షాపు యజమాని షేక్ గౌస్ తో అక్రమ సంబంధం ఏర్పరచుకుంది. ఈ విషయం తెలిసిన ప్రేమ్ కుమార్ తన భార్య భారతి ని నిలదీశాడు. అప్పటినుండి భార్యాభర్తల మధ్య తరచూ మనస్పర్థలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఏప్రిల్ 28 వ తేదీన రాత్రి సుమారు 8.00 గంటలకు ప్రేమ్ కుమార్ తన ఇంట్లో పెళ్లికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిపోయి తిరిగి రాలేదని, ఫోన్ చేసిన స్విచ్ ఆఫ్ వచ్చినదని.. భార్య భారతి కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కొత్తపేట పోలీసు వారు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినారు. దర్యాప్తులో భాగంగా మన ప్రేమకు అడ్డు వస్తున్న తన భర్త ప్రేమ్ కుమార్ ను చంపాలని భారతి ప్రియుడు షేక్ గౌస్ ను కోరింది. ఈ నేపథ్యంలో గౌస్ తన తమ్ముడు ఖాసిం, అతని స్నేహితుడు రెహమాన్ తో కలిసి పథకం రూపొందించాడు. ప్రేమ్ కుమార్ కు మాయమాటలు చెప్పి, కోర్నేపాడు పరిధిలో ఉన్న జగనన్న కాలనీ వద్దకు తీసుకువెళ్లారు. అతనికి ఫ్లూట్ గా మద్యం త్రాగించి, అనంతరం ఒక కర్ర తో వెనుక నుండి కొట్టి.. కత్తులతో ప్రేమ్ కుమార్ గొంతు కోసి హతమార్చారు. అనంతరం భారతి ఏమి తెలియనట్లు తన భర్త కనబడటం లేదని కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె పోలీస్ ఎదుట అంగీకరించింది. కేసులో భాగంగా నలుగురిని అరెస్ట్ చేసినట్లు ట్రాఫిక్ డిఎస్పి వివి నాయుడు తెలిపారు. కేసులో ప్రతిభ కనబరిచిన కొత్తపేట సీఐ అన్వర్ భాష, ఎస్ఐ ఎం హనుమంతరావు లను డీఎస్పీ అభినందించారు. నిందితుల అరెస్టు అనంతరం హత్యకు ఉపయోగించిన ఆయుధాలను స్వాధీనం చేసుకొని వారిని కోర్టులో హాజరు పట్టినట్లు పోలీసులు తెలిపారు.

## స్ట్రాంగ్ రూమ్ లో పోస్టల్ బ్యాలెట్లు భద్రం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** సోమవారం కలక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ మరియు గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి కి జిల్లాకు సంబంధించిన సర్వీస్ ఓటర్లు ఎలక్ట్రోనికల్లీ ట్రాన్స్మిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సిస్టమ్ (ఈటీపిబిఎస్) ద్వారా పోల్ చేసిన గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి రెండు ఓటరు కవర్లను పోస్టల్ శాఖాధికారులు పోటీలో వున్న అభ్యర్థుల సమక్షంలో అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మరియు గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి పోటీలో వున్న అభ్యర్థుల సమక్షంలో ట్రెజరీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లో సీజ్ చేసి భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, గుంటూరు పార్లమెంట్ సహాయక రిటర్నింగ్ అధికారి భీమారావు, పోటీలో వున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## అయోమయంలో వాలంటీర్ వ్యవస్థ

**మొదటిపేజీ తరువాయి**

35 సంవత్సరాలు లోపు వారు రాజీనామా చేయాలని, 35 సంవత్సరాలు దాటిన వారు రాజీనామా చేయవద్దని స్వయంగా పల్నాడు లోని పలువురు ఎమ్మెల్యేలు తెలియచేశారంటూ నియోజకవర్గంలో వాలంటీర్లు అయోమయంకి గురౌతున్నారు. అంతేకాకుండా తమకు అందచేస్తానన్న నగదును అంద చేయక, రోజువారి కూలికి వెళ్తే వచ్చే 5వందల రూపాయల నగదును కూడా కోల్పోవడంతో, వాలంటీర్లు నిరుత్సాహంతో వారి వారి స్వస్థలాలకు చేసేది ఏమీ లేక తిరిగి వెళ్లారు. ఇలా ఒక నియోజకవర్గంలోనే కాకుండా మరికొన్ని నియోజకవర్గాలలో కూడా వాలంటీర్లు ఇటువంటి చేదు అనుభవాన్ని ఎదుర్కొంటున్నారని, ఆయా ప్రాంత ప్రజలు గుసగుసలాడుకుంటుండటం గమనార్హం. ఏది ఏమైనా వాలంటరీ వ్యవస్థ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నష్టపోయారే తప్ప ఒరిగిందేమీ లేదని పలువురు అంటుండగా, అయోమయ స్థితిలోకి చేరింది అనడానికి ఏమాత్రం సంకోచించాల్సిన లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## అధికారుల తప్పిదం.. ఆందోళనలో 1,219 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు



**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో గందరగోళం తలెత్తింది. అధికారుల తప్పిదం కారణంగా 1219 మంది ఉద్యోగుల ఓట్లు ప్రశ్నార్ధకంగా మారాయి. నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను ఆదివారం నాదెండ్ల మండలం గణపవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పీవో, ఏపీవో, ఓపీవోలకు పోస్టల్ బ్యాలెట్ నమోదుకు అవకాశం కల్పించారు. మొత్తం 1219 మంది ఉదయం నుంచి సాయంత్రం వరకు బారులు తీరి ఓట్లు వేశారు. కార్యక్రమం పూర్తయిన తర్వాత అధికారులు పొరపాటును గుర్తించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు బదులు ఈవీఎంలో పెట్టే బ్యాలెట్‌ను ఉద్యోగులకు అందజేశారు. వారు దానిపైనే ఓటు వేశారు. ఓటింగ్ పూర్తయిన తర్వాత గుర్తించిన అధికారులు విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్‌కుమార్ మీనాకు కలెక్టర్ నివేదిక ఇచ్చారు. తెదేపా నేతలు వర్ల రామయ్య, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు సీఈవో ముకేష్ కుమార్ మీనాను కలిసి ఫిర్యాదు చేశారు. 1219 మంది ఉద్యోగులు ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని కోరారు. పొరపాటు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సీఎం సభకు జనసంద్రమైన మాచర్ల



**మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఈఎన్నికల్లో ఓటు వేసి వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపిస్తే మరలా పథకాలన్నీ కొనసాగుతాయని అన్నారు.టిడిపి ప్రభుత్వం వస్తే పథకాలను రద్దు చేస్తారన్నారు. చంద్రబాబు నాయుడు 2014లో ఇచ్చిన మేనిఫెస్టోను గమనిస్తే ఎన్ని పథకాలు అమలు చేశారో అర్థం అవుతుందని అన్నారు.ఇప్పుడు కూడా చంద్రబాబు నాయుడు దొంగ మేనిఫెస్టో తీసుకొచ్చి ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం లో 2 లక్షల 70 వేల రూపాయల సంక్షేమ పథకాలను ప్రజలకు అందించమన్నారు. ఇందుకోసం 130 సార్లు బటన్ నొక్కడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 2 లక్షల 31వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. వారిలో 1,35,000 ఉద్యోగాలు సచివాలయాల ద్వారా ఇచ్చామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో లా నేస్తం, తోడు, అక్క చెల్లెమ్మలకు ఆసరా,చేయూత అదేవిధంగా వాహన మిత్ర ఇచ్చామన్నారు. నాడు నేడు ద్వారా ప్రతి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తయారు చేశామన్నారు. అందులో భాగంగా పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన,మూడో తరగతి నుండి టోఫెల్ క్లాసులు, బైలింగ్ వెల్ టెస్ట్ బుక్స్,ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్లు అందజేయడం జరిగిందని అన్నారు.అమ్మ ఒడి,విద్యా దీవెన, వసతి దీవెన, పథకాలను అందించామన్నారు. మహిళల సాధికారతకు ఆసరా,సున్నా వడ్డీ రుణాలు, చేయూత,కాపు నేస్తం వంటి పథకాలు ఇచ్చామన్నారు. వైసిపి మేనిఫెస్టో బైబిల్,ఖురాన్ భగవద్గీత తో సమానం అని అన్నారు.ఈనెల 13 జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మాచర్ల నియోజకవర్గ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలన్నారు. 59 నెలల్లో గత ప్రభుత్వాలు చేయనంత అభివృద్ధి ఈ ప్రభుత్వంలో చేశామన్నారు. ప్రజలంతా క్షేమంగా ఉండాలంటే వైసిపికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. చంద్రబాబు నాయుడుకు ఓటేస్తే రాష్ట్రం అదో గతి పాలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ప్రముఖులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భవన నిర్మాణ రంగ కార్మికుల జీవితాలతో ఆడుకున్న వైసీపీ: జంగా కృష్ణ మూర్తి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** ఇసుక మాఫియాతో వైసీపీ భవన నిర్మాణ రంగ కార్మికుల జీవితాలతో ఆడుకుంటుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి, మాజీ ఎమ్మెల్యే జంగా కృష్ణమూర్తి విమర్శించారు. సోమవారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో టి.యన్.టి.యుసి ఆధ్వర్యంలో కార్మిక సోదరులతో ఆత్మీయ సమావేశం జరిగినది. ఈ సందర్భముగా గళ్ళ మాధవి మాట్లాడుతూ.... వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ రంగ కార్మికుల జీవితాలకు భరోసా కరువైందన్నారు. తె లుగుదేశం హయాంలో రూ.1500 లోపు మాత్రమే లభించిన ట్రాక్టర్ ఇసుక ఇ ప్పుడు రూ.6వేలకు పెరిగిందన్నారు. గడిచిన ఐదేళ్లగా భవన నిర్మాణం కార్మికు ల భవిష్యత్ అంధకారంలోకి వెళ్ళిందని, ఇప్పటికైనా కార్మికులు వాస్తవ పరిస్థితు లను గుర్తించాలని మాధవి కోరారు. వైసీపీ మరోసారి అధికారంలోకి వస్తే రాష్ట్రం విడిచి పొరుగు రాష్ట్రాలకు వలసలు వెళ్ళిల్సిందేనన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కార్మికులకు భరోసా లభిస్తుందని తెలిపారు. ఇసుకను ఉచి తంగా అందజేస్తామని తెలిపారు. అలాగే జంగా కృష్ణ మూర్తి మాట్లాడుతూ... కార్మిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్ర మాద బీమా, ఆరోగ్య బీమా, వివాహప్రోత్సాహక సహాయం అందిస్తామని పేర్కొ న్నారు. వచ్చే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. అలాగే ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి శేషగిరిరావు, సింహాద్రి కనకాచారి తదితరులు పాల్గొన్నారు. ట్రిపుల్ ఎక్స్ అధినేత మాణిక్య వెల్ గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకముగా కలుసుకున్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ అభ్యర్థి గళ్ళ మాధవి గారు.

# ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి ఓటు హక్కును తిరస్కరించరాదు

### స్పాట్‌లోనే ఫార్మ్ 12ను స్వీకరించి ఓటు హక్కును కల్పించండి

### జిల్లా ఎన్నికల అధికారులకు, ఆర్వోలకు ఆదేశాలు జారీ చేసిన సీఈఓ మీనా

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి ఓటు హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించవద్దని, స్పాట్ లోనే ఫార్మ్ 12 ను స్వీకరించి అర్హులైన ఉద్యోగులందరికీ ఓటు హక్కును కల్పించాలని రాష్ట్ర ప్రధాని ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులకు, ఆర్వోలకు ఆదేశాలు జారీచేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న కొందరు ఓటర్లు ఫారం-12ను సకాలంలో సమర్పించలేకపోవడం వల్ల తమ ఓటును వినియోగించుకోలేకపోతున్నారనే విషయం తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఏ ఉద్యోగి/ఓటరు ఓటు హక్కును తిరస్కరించరాదని పునరుద్ఘాటించారు. అనివార్య పరిస్థితుల కారణంగా ఎన్నికల విధుల్లో ఉన్న ఓటరు 1 మే 2024లోపు ఫారమ్-12ను సమర్పించలేకపోతే, ఏ ఆర్వో పరిధిలో ఆ ఉద్యోగి ఓటరుగా నమోదు అయ్యారో, ఆ ఆర్వో కు ఫార్మ్ 12 సమర్పించేందుకు మరియు ఆ ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకొనేందుకు అనుమతించాలని ఆయన ఆదేశించారు. ఈ నెల 7 మరియు 8 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆ ఫెసిలిటీషియన్ కేంద్రాలు పని చేస్తాయని ఆయన తెలిపారు. ఉద్యోగులకు మంజూరు చేసిన స్పెషల్ క్యాజువల్ లీవ్ ను సద్వినియోగం చేసుకుంటూ పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్లో ఓటు హక్కు అవకాశాన్ని వినియోగించుకోవచ్చు అన్నారు. ఈసీఐ మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత గడువులోగా ఎన్నికల విధుల్లో ఉన్న అర్హులైన ఓటర్లందరి ఓటు హక్కును తప్పకుండా సద్వినియోగం చేసుకునేలా ఆర్వోలు అందరూ సహకరించాలని ఆయన ఆదేశించారు. ఓటర్ల వివరాలు, అపాయింట్‌మెంట్ ఆర్డర్ యొక్క నిర్ణీత ధృవీకరణ తర్వాత మరియు పోస్టల్ బ్యాలెట్ ఇప్పటికే జారీ చేయబ డలేదని నిర్ధారించుకున్న తదుపరి ఓటు హక్కును వినియోగించుకోవడానికి అనుమతించాలని ఆర్వోలకు ఆయన సూచించారు. ECI మార్గదర్శకాల అమల్లో ఏమైనా తేడా వస్తే అందుకు సంబంధిత ఆర్వోలు బాధ్యత వహించాల్సి ఉంటుందని, అటువంటి అధికారులపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## తండ్రి కోసం తనయుడు విస్తృతంగా ఎన్నికల ప్రచారం

**వినుకొండ, మేజర్ న్యూస్:** జనసేన, బీజేపీ, తెలుగుదేశం పార్టీ బలపరిచిన వినుకొండ నియోజకవర్గ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీవి ఆంజనేయులు గారి కోసం ఆయన కుమారుడు హరీష్ బాబు విస్తృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఆదివారం వినుకొండ పట్టణంలోని 10వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రజలతో మాట్లాడుతూ. రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని కోరారు.

## వ్యాపార వర్గాలకు అండగా ఉంటా



**గుంటూరు, మేజర్ న్యూస్:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వర్తక,వ్యాపారవర్గాలకు అండగా ఉంటానని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ,జనసేన,బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గళ్ళ మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు 32 కోబాల్డ్ పేట,34వ డివిజన్ లో బ్రాడీపేటలో గళ్ళా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భముగా కోబాల్ట్ పేట లో పర్యటించిన గళ్ళా మాధవికి స్థానిక ప్రజలు తమ సమస్యలను ఏకరవు పెట్టారు. విద్యుత్ బిల్లులను సాకుగా చూపి, పథకాలను ఆపేశారన్నారు. గళ్ళ మాధవి స్పందిస్తూ... షరతులు లేకుండా ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందిస్తామని గళ్ళా మాధవి హామీనిచ్చారు. అనంతరం బ్రాడీపేటలో పర్యటించిన గళ్ళ మాధవీ వ్యాపారవర్గాలతో మాట్లాడుతూ.. రాజధాని లేని రాష్ట్రంగా ఏపీని తయారుచేశారని, అమరావతిని సర్వనాశనం చేశారని దీని వలన వ్యాపారులు తీవ్రంగా నష్టపోయారని గళ్ళ మాధవి ఆవేదన వ్యక్తం చేసారు. వ్యాపారాలు అందరూ కలిసి కట్టుగా టీడీపీని గెలిపించాలని మాధవి కోరారు. ఈ కార్యక్రమంలో కిరణ్, అస్మా,చిన్న బాజీ, మన్నయ్య, జుపిటర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి ధర్మాన్ని నిర్దేశించే గ్రంథం రామాయణం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : సర్వ మానవాళికి సత్యాన్ని, ధర్మాన్ని, నిర్దేశించే అత్యుత్తమైన గ్రంథం శ్రీరామాయణమని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు కె.వి.కోటేశ్వరరావు అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై సోమవారం సంక్షిప్త రామాయణంపై ఆధ్యాత్మిక ప్రవచనం ప్రారంభమైంది. తొలుత ఆలయ కమిటి సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కోటేశ్వరరావు ప్రవచనం చేస్తూ మానవ జీవితం అత్యంత పవిత్రమైనదని, మనం కోరుకుంటే మానవ జీవితం లభించదన్నారు. మానవ జీవితాన్ని గొప్పగా వినియోగించుకోవడం లోనే సార్థకత ఉందన్నారు. మానవుడు తన జీవితం కోసం ఆలోచిస్తున్నాడే గాని క్షణం క్షణం తరిగిపోయే ఆయుష్షును గ్రహించలేకపోతున్నాడన్నారు. శ్రీరాముడు పుట్టుకతోనే పూర్ణ పురుషుడుగా పుట్టలేదని, మహోన్నత విలువలతో పూర్ణ పురుషుడైనాడు అని అన్నారు. సకల సద్గుణాలతో ప్రజా పాలన చేశాడన్నారు. బ్రతుకులు బాగుచేసుకోవాలన్నా, జీవితం సరిదిద్దుకోవాలన్నా అత్యున్నతమైన రామాయణ గ్రంథపఠనం ఒక్కటే శరణ్యమన్నారు. కార్యక్రమంలో మన్నవ రవిప్రసాద్, పి. శివారెడ్డి, సాంబశివరావు, మురికిపూడి లక్ష్మీ, సత్యనారాయణలు తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురంలో జై భీమ్ ఫెడరేషన్ సభ్యుల ప్రచారం



కొల్లిపర,మేజర్ న్యూస్: ప్రజా నాయకుడు అన్నాబత్తుని శివకుమార్ ని గెలిపించాలని జై భీమ్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కటేవరపు దేవనంద్ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మండలంలోని సిరిపురం గ్రామంలో జై భీమ్ ఫెడరేషన్ సభ్యులు సోమవారం ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా దేవనంద్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు శివకుమార్ అని,ఎన్నికలకు వచ్చే నాయకులను నమోద్దన్నారు.ఫ్యాన్ గుర్తుకు ఓటేసి శివకుమార్ ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చిలక సుమతి,సయ్యద్ ఆషా, కటేవరపు గోవాకుమారి,కొత్తపల్లి రామారావు, గ్రామస్థులు అత్తోట ప్రసాద్,వెంకటప్పయ్య, అత్తోట పేతురు పాల్గొన్నారు.

## ముగిసిన విబిఎస్ తరగతులు




తెనాలి,మేజర్ న్యూస్: స్థానిక ఐతానగర్ బేరకా ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో చిన్నారులకు విబిఎస్ నిర్వహించారు. వేసవి సెలవుల్లో చిన్నారులకు మానసిక వికాసానికి విబి ఎస్ లాంటి కార్యక్రమాలు చిన్నారులకు ఎంతగానో దోహదపడతాయని దైవ సేవకులు బ్రదర్ భాగ్యరాజు అన్నారు. ఏప్రిల్ 24నుంచి నిర్వహిస్తున్న ఓకేషనల్ బైబిల్ స్కూల్ తరగతులు సోమవారంతో ముగిసాయని పేర్కొన్నారు. బైబిల్ లో పొందుపరచిన అంశాలతో పాటు చిన్నారులను మానసికంగా ఉత్తేజపరచే ఆటపాటలు, బైబిల్ కథలు, పపెట్ షో, మ్యాజిక్ షో చిన్నారులను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. బైబిల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులతో పాటు విబిఎస్ తరగతుల్లో పాల్గున్న వారందరికి బైబిల్ మెటీరియల్ ఉచితంగా పంపిణి చేశామన్నారు. కార్యక్రమంలో బేరాకా చర్చ్ నిర్వాహకులు బి లూథర్ పాల్, సత్యన్నారాయణ, కె సమూయేలు, విజయరాజు, పిల్లి సతీష్ చంద్ర, అత్తోట భాగ్యరావు, హైదరాబాద్ హెబ్రోను సోదరీమణులు సహాయ సహకారాలు అందించారు.

## రాజ్యాంగ హక్కుల పరిరక్షణకై మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయండి




మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : ఈనెల 10వ తేదీ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు స్థానిక భోగి వినోద్ గ్రాండ్స్ కొండపనేని టవర్స్ లో జరిగే ఛలో మంగళగిరిని జయప్రదం చేయాలనీ మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గుర్రం రామారావు పిలుపు నిచ్చారు. ప్రబుద్ధ రిపబ్లికన్, పీపుల్స్ రిపబ్లికన్ పార్టీ మాల సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వం రద్దు చేసిన దళిత పథకాలకు నిరసనగా వేలాది మందితో ఛలో మం గళగిరి నిర్వహిస్తున్నామని. ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి, మాల మహానా డు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు గుర్రం రామారావు తెలిపారు. మంగళగిరి నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్ నందు సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో రామారావు మాట్లాడు తూ ఈనెల 10వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటల కు మంగళగిరిలోని భోగి వినోద్ గ్రాండ్స్ కొండపనేని టవర్స్ ఎదురుగా జరిగే చలో మంగళ గిరి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కై మాలల సింహ గర్జన సభకు ముఖ్యఅతిథిగా ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు, మాలల జేఏసీ కన్వీనర్ మల్లెల రాజకీయ వేత్త పారుపల్లి సురేష్, మేజర్ చంద్రకాంత్ స్వామి సౌత్ ఇండియా పార్టీ కోఆర్డినేటర్ తదితరులు పాల్గొని ప్రసంగి స్తారని రామారావు వెల్లడించారు. అనంతరం కరపత్రాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న మాలలు అందరూ పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని రామారావు కోరారు. ఈ మీడియా సమావేశంలో నాయకులు దార్ల గంగరాజు, బుస్సా గోపి, గుర్రం రోహిత్ లు పాల్గొన్నారు.

## ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేస్తామనడం దుర్మార్గం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ముస్లింలకు రిజర్వేషన్లు ఎత్తివేస్తామనడం దుర్మార్గమని, అటువంటి పార్టీతో జతకట్టిన చంద్రబాబును ప్రజలు ఓడించడం ఖాయమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు డివిజన్ల నుంచి సోమవారం ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలు స్థానిక శ్యామలానగర్‌లోని మంత్రి నివాసానికి చేరుకుని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ముఖ్యంగా ముస్లిం సామాజికవర్గం నుంచి ఈ చేరికలు భారీ సంఖ్యలో ఉన్నాయి. వారిని ఉద్దేశించి మంత్రి విడదల రజిని మాట్లాడుతూ ముస్లింలకు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారని గుర్తుచేశారు. ఈ రిజర్వేషన్లు వారికి మతపరంగా ఇచ్చినవి కావని, ముస్లింలలో 90 శాతం మంది సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున, వారిని గుర్తించి ప్రత్యేకంగా వారిని బీసీ%-%ఈ కింద చేర్చి నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారని వివరించారు. వైఎస్సార్ కల్పించిన రిజర్వేషన్ల పుణ్యమా అని ఈ 15 ఏళ్లలో వేలాది మంది ముస్లిం యువతీ, యువకులు ఉన్నత చదువులు చదివి ఉన్నతోద్యోగాలు పొందగలిగారని వివరించారు. ముస్లింలకు మేలు జరగాలంటే జగనన్నకు మద్దతు ఇవ్వాలని, ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. 19, 20 డివిజన్ల నుంచి నగరంలోని నల్లచెరువు 19, 20 డివిజన్ల నుంచి వైఎస్సార్ సీపీ గుంటూరు వెస్ట్ మైనార్టీ సెల్ సెక్రటరీ షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో 30 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో షేక్ షబ్బీర్ (మౌలానా), షేక్ నజీర్, షేక్ సైదా, సాంబయ్య, నాగరాజు, తిరుపాల్, సయ్యద్ రఫీ, జహంగీర్ బాషా, కొరిటపాటి శ్రీను, షేక్ బాషీ, షేక్ బాజీ, షేక్ బద్రుద్దీన్, షేక్ కరిముల్లా, షేక్ జానీ తదితరులు ఉన్నారు. మాజీ కార్పొరేటర్ షేక్ సైదా ఆధ్వర్యంలో.. 22వ డివిజన్ శ్రీనివాసరావుపేట నుంచి మాజీ కార్పొరేటర్ షేక్ సైదా ఆధ్వర్యంలో 30 మంది పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో షేక్ హుస్సేన్, షేక్ ఖాజా, షేక్ జానీ, షేక్ బాజీ, షేక్ అబ్దుల్ రజాక్, షేక్ సైదా, షేక్ జానీ, దుర్గ, శ్రీను తదితరులు ఉన్నారు. 22వ డివిజన్‌లో టీడీపీ నుంచి 50 మంది చేరిక 22వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ నాయకుడు జగన్ కోటి ఆధ్వర్యంలో టీడీపీ నుంచి 50 మంది చేరారు. ఆలా నాగమల్లేశ్వరరావు, టి.పిచ్చయ్య, పట్టంశెట్టి కోటేశ్వరరావు, టి. ప్రసాద్, ఆలా వెంకటేశ్వరరావు, ఆలా శ్రీనివాసరావు, ఎస్కే సుభాని, పట్టంశెట్టి నారాయణ, పొదిలాకుల రమేష్, టి.నరేంద్ర, ఆలా కాశి, పట్టంశెట్టి లక్ష్మీనారాయణ, అంబటి శివ తదితరులు చేరారు. పార్టీలో చేరిన వారందరికీ మంత్రి రజిని వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే సోమవారం జరిగే ఎన్నికల్లో అందరూ వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రెండో క్లస్టర్ కార్యదర్శి దొంతా బ్రహ్మం ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండో క్లస్టర్ కార్యదర్శి దొంతా బ్రహ్మం ఆధ్వర్యంలో స్థానిక 25వ డివిజన్ కు చెందిన 50 మంది కాంగ్రెస్, టీడీపీ నుంచి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు గంటా పూర్ణతో పాటు ఏసోబు, ఆనంద్, ఎర్రంశెట్టి సునీత, నాగరాజు, సతీష్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చంద్రగిరి కరుణకుమారి, చంద్రగిరి ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.. ఐదేళ్లు అండగా నిలబడతాం



పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తమని ఆశీర్వదిస్తే ఐదేళ్లు అండగా నిలబడతామని.. ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరాయలు, చదలవాడ అరవింద్ బాబు అన్నారు. సోమవారం నరసరావుపేట రూరల్ మండలంలోని.. రావిపాడు, అల్లూరి వారి పాలెం, అరవపల్లి, పెట్రూవారిపాలెం, కాకాని, కోటప్పకొండ, యక్కల వారి పాలెం, గోనెపూడి, చింతల పల్లి, ఎలమంద గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న సైకిల్ గుర్తుని గుర్తుంచుకొని, ఎంపీ అభ్యర్థి అయితే బట్టన్ 4 పైన, ఎమ్మెల్యే అభ్యర్థి అయితే బటన్ 1 పైన నొక్కి బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో మండు టెండను సైతం లెక్కచేయకుండా ప్రజలు తరలివచ్చారు. రేపు జరగబోయే మంచిని మాత్రమే గుర్తుంచుకోవాలని, ఎటువంటి ప్రలోభాలకు లొంగొద్దని, భయభ్రాంతులకు గురవద్దని కోరారు. పల్నాడులో రైతులకు మేలు జరగాలంటే గోదావరి జలాలను సాగర్ కుడి కాల్వకు తెచ్చుకోవాలని,, ఈ ప్రాజెక్టుకు ఇప్పటికే చంద్రబాబు నాయుడు గారు శంకుస్థాపన కూడా చేశారని అన్నారు. జల్జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి నీరు అందించేందుకు పల్నాడు కి రూ.500 కోట్లు మంజూరు అయ్యాయని, కానీ పనులు చేస్తే ఎక్కడ డబ్బులు రావోనని కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని, మేము అధికారంలోకి రాగానే.. నిధులు సమర్థవంతంగా వినియోగించుకొని ప్రతి ఇంటికి కుల ఏర్పాటు చేస్తామన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పేదవాని జీవన దశ దిశ మార్చబోతున్నామని అన్నారు. గ్రామాల్లో నాయకుల మధ్య ఉన్న పొరపత్యాల్ని సరిదిద్దుకొని సమిష్టిగా తెదేపా విజయానికి కృషి చేద్దామని అన్నారు. ప్రతి గ్రామంలో నాయకుడికి సముచిత స్థానం కల్పించి, నిధులు అందేలా చూసి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. పల్నాడు ప్రాంత సమస్యలు తెలిసిన వాడిగా, ప్రజల బాగోగులు అవగాహన చేసుకున్న వాడిగా మరలా నేను ఇక్కడ పోటీ చేస్తున్నానని, గత ఐదేళ్లు అండగా ఉన్నానని.. అవకాశం ఇస్తే పల్నాడులో మరింత అభివృద్ధి సాధిస్తానని, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాననిచెప్పారు.

# భూ సాంద్రత పెంచేందుకు పంట అవశేషాలు ఉపయోగించుకోండి



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు మండలంలో ములుకుదురు గ్రామంలో పంట అవశేషాలను నేల లో కలపడం వలన కలిగే ప్రయోజనాలు అని కార్యక్రమం పైక్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ పి రామాంజనేయులు ప్రస్తుత పరిస్థితుల్లో మొక్కజొన్న మరియు జొన్న వ్యవసాయ అవశేషాలను మల్చర్ అనే ట్రాక్టర్ తో లాగే వ్యవసాయ పనిముట్టును మొక్క జొన్న కం దేలు ఇరగదీసుకుని బయట వేసుకున్న తర్వాత అలాగే జొన్న కంకులు కోసుకొని బయట వేసుకున్న తర్వాత ఈ మల్చర్ ను ఉపయో గించి వ్యవసాయ పంట అవశేషాల ను చిన్న చిన్న ముక్కలుగా విడగొట్టి నేలపై పరిచినట్లు చేయడం తదుపరి వర్షం వల్ల కానీ నీరు పెట్టడం వల్ల కానీ తేమ తగిలిన తరువాత గురు లేదా రోటోవేటర్తో నేల లో కలియ దున్నడం చేస్తే నేలలో సేంద్రియ కర్బను పెంచి సూక్ష్మజీవుల సాంద్రతను బాగా పెంచుట కు ఉపయోగపడు తుంది. ఇలా సూక్ష్మజీవుల సాంద్రత పెరగడం వలన భూమి సారం పెరిగి నేల ఆరో గ్యం బాగుపడుతుంది. తద్వారా మొక్కకు కావల సిన సూక్ష్మ పోషకాలన్నియు సక్రమంగా మొక్కకు అంది మొక్క పెరుగుదలకు బాగా సహాయకారిగా ఉంటుంది. కనుక రైతు సోదరులందరూ వ్యవసాయ పంట అవశేషాలను తగుల పెట్టకుండా ఈ మల్చర్ సహాయంతో పంట వ్యవసాయ అవశేషాలను నేల లో కలియదున్నవలెనని సాయ శాఖ నుండి తెలియపరచుచున్నాము. ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం మరియు ఆత్మ డిపిడి పి రామాంజనేయులు, అలాగే జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి ఎం రాజీవంసీ , స్థానిక మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి బివెంకట రమణ స్థానిక గ్రామ వ్యవసాయ నాయకులు డివి సుబ్బారావు గారు ములుకుదురు నందూరు గ్రామ రైతు సోదరులు హాజరైనారు

# భక్తిశ్రద్ధలతో చండీహోమం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ధార్మిక ప్రాంగణంలో భారతీధార్మిక విజ్ఞాన పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం మాసశివరాత్రి సందర్భంగా గణపతి, చండీహోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బొల్లేపల్లి సత్యనారాయణ లలితాంబ దంపతులచే 9మంది వేదపండితుల నిర్వహణలో గణపతికి, శివలింగానికి, నవగ్రహాలకు విశేష అభిషేకాలు, అర్చనలు, లక్ష్మీగణపతి, చండీ, రుద్ర హోమాలు నిర్వహించి పూర్ణాహుతి చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సిహెచ్. మస్తానయ్య, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల సంక్షేమం వైయస్ జగన్ తోనే సాధ్యం... అంబటి మురళీకృష్ణ



మేజర్ న్యూస్ : ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత ఇస్తూ వారి సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్ర మేనని పొన్నూరు వైయస్సార్సీపి అభ్యర్థి అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. పొన్నూరు పట్టణ మండల ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావే శానికి ముందు మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి అంబటి మురళీకృష్ణతో ఆర్యవైశ్యులు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పూల వర్షం భారీ గజమాలతో ఆర్యవైశ్యులు అంబటి ముర ళీకృష్ణను ఘన స్వాగతం పలికారు. స్థానిక కిరాణా మర్చంట్ అసోసియేషన్ కళ్యాణమండపంలో ఆదివారం రాత్రి ఏర్పాటుచేసిన వైకాపా ఆర్యవైశ్య నాయకులు జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ జీఎస్టి ఇన్కమ్ టాక్స్ తదితర వేధింపుల ద్వారా ఆర్యవైశ్యులను చంద్రబాబు అనేక ఇబ్బందులను గురిచేసినట్లు ఆయన తెలిపారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి వారి అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేస్తానని ఆయన తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆర్యవైశ్యులకు అన్ని పథకాలు అమలు చేసినట్లు ఆయన తెలిపారు. మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముద్దాడి గిరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత లేదని ఆయన పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమం వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఆర్యవైశ్యులు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. సహస్ర లింగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ప్రతాప్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. భారీ మెజార్టీతో ఆయనను గెలిపించుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే వైసీపీ బలం



**-పశ్చిమ తలరాతను నిర్ణయించే సమయం వచ్చేసింది**

**-పశ్చిమలోని కార్పొరేటర్లుతో సమావేశమైన మండలి విప్ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే మద్దాలి గిరి తదితరులు**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : కార్యకర్తలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. స్థానిక చంద్రమౌళినగర్లోని వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ పరిధిలోని కార్పొరేటర్లు, ఆయా డివిజన్ల ఇన్చార్జిలు, అధ్యక్షులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ పశ్చిమ తలరాతను నిర్ణయించే సమయం వచ్చేసిందని తెలిపారు. ఈ వారం రోజులే అత్యంత కీలకమని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ గెలుపు ఎంత ముఖ్యమో ఓటర్లందరీ తెలుసని చెప్పారు. గుంటూరు అభివృద్ధి మనతోనే సాధ్యమనే విషయం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసున్నారు. డివిజన్లలో నాయకులంతా అప్రమత్తంగా ఉండి ప్రజలందరితో ఓట్లేయించాల చూడాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు అయిపోయేవరకు ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు స్వేచ్ఛగా ఎన్నికల్లో పాల్గొంటే చాలు అని తెలిపారు. డివిజన్లలో ఇప్పటికే క్షేత్రస్థాయికి వెళ్లి నాయకులంతా కష్టపడి పనిచేస్తున్నారని, ఇలానే ముందుకు సాగితే ఊహించినదానికంటే గొప్ప ఫలితాన్ని సాధించొచ్చని వెల్లడించారు. ఐక్యంగా పనిచేద్దాం: శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి ఈ ఎన్నికల్లో గుంటూరు పశ్చిమలోని వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలే రేపటి విజయానికి నాంది పలుకుతాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే మద్దాలి గిరి మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని చెప్పారు. డివిజన్లలో ఏ సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

# తెనాలిలో కూటమిని భూస్థాపితం చేస్తా







తెనాలి మేజర్ న్యూస్ : తెనాలిలో కూటమిని భూస్థాపితం చేస్తామని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని 35,36,37,40 వార్డులలో మహా పాదయాత్ర కొనసాగించారు.గంగానమ్మ గుడి వద్ద నుంచి మొదలైన పాదయాత్ర హై స్కూల్ మీదగా రజకచెరువు వెనుక వైపు,ఏఎస్ఎన్ కళాశాల మీదగా లెక్చరర్ కాలనీ పార్టీ కార్యాలయం మీదగా కెకెఆర్ గౌతమ్,సత్యనారాయణ సమాధి మీదగా 40వ వరకు కొనసాగుతుంది.కౌన్సిలర్లు గోడవర్తి హరే రామ్,వార్డు ఇన్ఛార్జ్ ఏలూరు శేషగిరిరావు,నాగమల్లేశ్వరరావు,37వ వార్డు కౌన్సిలర్ సువర్ణ రేఖ దేవి,నల్లిబోయిన రాం నరేష్,మున్సిపల్ వైస్ ఛైర్మన్ అత్తోట నాగవేణి ఆధ్వర్యంలో భారీ గజామాలతో సత్కరించారు.అనంతరం బాణసంచా కాల్చారు.భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు హారతులు పలికారు. ఈ సందర్భంగా అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ తెనాలిలో కూటమిని భూస్థాపితం చేస్తామన్నారు.దేశంలోనే మన్ననలు పొందిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని ఎన్ని కుయుక్తులు చేసిన 2024లో వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని చెప్పారు. ఎమ్మెల్యేగా నన్ను ఎంపీగా కిలారి రోశయ్యను గెలిపించాలని అభ్యర్థించారు.గత ప్రభుత్వాలు ఏర్పాటు చేయని పథకాలను వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చారని చంద్రబాబు అబద్దాలు చెప్పి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమనేది కల అని అన్నారు.2019 ఎన్నికల్లో ఇచ్చిన సీట్ల కంటే అధికంగా ప్రజలు ఇవ్వబోతున్నారని అది త్వరలోనే ఉందన్నారు.ఇక చంద్రబాబు రాజకీయ భవిష్యత్ అయిపోయిందని కొడుకు లోకేష్ ఒక దద్దమ్మని చేతకాని లోకేష్ ను రాజకీయాల్లోకి తెచ్చి చంద్రబాబు ఏమి చేయలనుకుంటున్నాడో అర్థంకావట్లేదన్నారు.కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు,అభిమానులు పాల్గొన్నారు.

**తెదేపా నుంచి వైసీపీలో చేరికలు**

స్థానిక 12వ వార్డుకి చెందిన తెదేపా నాయకులు కంచర్ల రాజేష్ వారి మిత్ర బృందం 30 మందితో తెదేపా వీడి సోమవారం పార్టీ కార్యాలయంలో వైసీపీలో జాయిన్ అయ్యారు.వారికి పార్టీ కండువా కప్పి అన్నాబత్తుని శివకుమార్ ఆహ్వానించారు.వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన పార్టీలో జాయిన్ అయ్యామని వారు తెలిపారు.శివకుమార్ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# మంగళగిరి లో నగదు సీజ్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఫ్లైయింగ్ స్క్వాడ్ లు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి నిర్వహించిన మంగళగిరి నియోజకవర్గ పరిధిలో రూ.3,05,400 /- ల విలువ గల నగదు , తెనాలి నియోజకవర్గ పరిధిలో రూ.1,00,000/-ల నగదు, గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలో జూద నిర్వహణకు సంబంధించి నగదు రూ.34,110/- లు, రూ.7,480/- ల విలువ గల 10.7 లీటర్ల మద్యం, తాడికొండ నియోజకవర్గ పరిధిలో రూ.1,00,000/-ల నగదు సీజ్ చేయడం జరిగింది. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీలలో మే 06 వ తేది సాయంత్రం 6 గంటల వరకు రూ.3,17,17,881/- ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేయటం జరిగింది.

# ఎన్నికల విధుల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు గుంటూరు తూర్పు నియోజకవర్గానికి ఏసి కాలేజిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ లో ఓటర్లకు తగిన సమాచారం అందించేందుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్, సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం స్థానిక ఏసి కాలేజిలోని ఫెసిలిటేషన్ సెంటర్ ని పరిశీలించి, పోస్టల్ బ్యాలెట్ కి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ %ఁ% ఆర్ఓ మాట్లాడుతూ, ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కుని వినియోగించుకోవడానికి అనువుగా ఏసి కాలేజి ఫెసిలిటేషన్ సెంటర్ లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కి దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు ముందుగా హెల్ప్ డెస్క్ లో తమ ఓటు వివరాలు తెలుసుకొని, ఓటింగ్ కోసం వివిధ నియోజకవర్గాలకు వేరు వేరుగా ఏర్పాటు చేసిన 6 ప్రత్యేక కౌంటర్లలో ఓటు వినియోగించుకోవచ్చని తెలిపారు. 7వ తేదీ ఓపిఓలు, 8వ తేదీ పోలీసులు, ఎన్నికల విధులు కేటాయించబడిన ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ కి ఏర్పాట్లు చేశామని తెలిపారు.

# జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించడమే లక్ష్యం



పొన్నూరు మేజర్ న్యూస్ : జనసేన పార్టీ చేబ్రోలు మండల అధ్యక్షుడు చందు శ్రీరాములు గుంటూరు జిల్లా పొన్నూరులో ఏర్పాటు చేసిన పవన్ కళ్యాణ్ వారాహి బహిరంగ సభను విజయవంతం చేసిన గుంటూరు ఎంపీ కూటమి అభ్యర్థి పెమ్మసాని చంద్ర శేఖర్,పొన్నూరు కూటమి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కి,అంబటి రాయుడికి,ప్రజలకు,ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేకమైన అభినందనలు తెలిపిన జనసేన పార్టీ చేబ్రోలు మండల అధ్యక్షుడు చందు శ్రీరాములు.భగభగ మండుతున్న అగ్నిని సైతం లెక్కచేయకుండా పవన్ కళ్యాణ్ పై గుండెల్లో ఉన్నటువంటి అభిమానాన్ని గొడుగు గా మార్చుకొని వైకాపాను అధికారం నుంచి దించేందుకు ప్రతి జన సైనికుడు,వీర మహిళలు,ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు.కార్యక్రమంలో జనసేన పార్టీ చేబ్రోలు మండల అధ్యక్షులు చందు శ్రీరాములు తో పాటు చేబ్రోలు గ్రామా అధ్యక్షుడు జి. సుజీత్,మండల సమన్వయకర్త శ్రీహరి,ముసల శ్రీనివాస్,జి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లాయర్ మొయినుద్దీన్ టిడిపిలో చేరిక



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'వైసీపీ ప్రభుత్వానికి కాలం చెల్లింది. రాబోయే కాలం టిడిపిదే. ప్రజలు కూడా టిడిపి ఆగమనాన్ని స్వాగతిస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసిపి నాయకులు వరుస పెట్టి ఆ పార్టీని వీడుతున్నారు. టిడిపి నాయకత్వంపై నమ్మకంతో పార్టీలో చేరుతున్న మొయినుద్దీన్‌కు శుభాకాంక్షలు.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు అన్నారు. వైసీపీ నాయకుడు, మాజీ శాఫ్ డైరెక్టర్ లాయర్ మొయినుద్దీన్ గుంటూరులోని స్థానిక పార్లమెంటరీ కార్యాల యంలో డాక్టర్ పెమ్మసానిని సోమవారం కలిశారు. పెమ్మ సాని నేతృత్వంలో ఆయన టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టిడిపిలో చేరిన మొయినుద్దీన్ కు పార్టీ కండువా కప్పిన పెమ్మసాని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ ప్రజలు జగన్ ప్రభుత్వంపై విసిగి పోయి ఉన్నారని, టిడిపికి ఓటు వేసే అవకాశం ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారని తెలిపారు. అనంతరం మొయినుద్దీన్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో టిడిపికి, పెమ్మసానికి మెజారిటీ ఓట్లు పడేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా పెమ్మసానికి హామీ ఇచ్చారు. విద్యావంతుడు, గుణశీలి అయిన పెమ్మసాని వంటి నాయకుడి నాయకత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందనే నమ్మకంతో టిడిపిలోకి చేరానని ఆయన ఈ సందర్భంగా వెలిబుచ్చారు. కాగా మాజీ కార్పొరేటర్ గంట పెద్దబ్బాయి, గుంటుపల్లి శేషగిరిరావు సమక్షంలో జరిగిన ఈ చేరికల్లో మొయినుద్దీన్ తో పాటు ఎస్ ఎస్ పీరన్, తదితరులు పెమ్మసాని నేతృత్వంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

# నిధులు గోరంత - ప్రచారం చేసుకునేది కొండంత

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వైసీపీ ప్రభుత్వంలో కాపు కార్పొరేషన్ కు కేటాయించిన నిధులు కొండంత ప్రచారం చేసుకునేది కొండంతలా ఉందని జనసేనపార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు విమర్శించారు. మంగళగిరిలోని జనసేనపార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషు ప్రజల్ని తప్పుదోవ పట్టించే విధంగా జనసేనాని పవన్ కళ్యాణ్ పై విమర్శలు ఖండిస్తున్నాం. కాపు కార్పొరేషన్ కు 10వేల కోట్ల నిధులు ప్రకటించి 36 వేల కోట్లు ఖర్చు చేశామని సిఎం ప్రకటించడం కాపు జాతిని మోసగించడమే. అడపా శేషు కాపు కార్పొరేషన్ ద్వారా ఖర్చు చేసిన నిధుల వివరాలు బహిర్గతం చేయాలి. సిఎం హాజరు అవుతున్న బహిరంగ సభలకు ప్రజలు దూరంగా ఉండడంతో సభలు వెల వెలబోతున్నాయి. విదేశీ విద్య పథకం ద్వారా ఎంత మంది విద్యార్థులకు లబ్ధి చేకూరిందో సిఎం వాస్తవాలు వెల్లడించాలి. రాజ్యాధికారం సాధించాలంటే కేవలం కాపుల బలం సరిపోదు, అన్ని వర్గాలను కలుపుకుని




కాపులు పెద్దన్న పాత్ర పోషించాలన్న జనసేనాని పిలుపును కాపులు గుర్తుంచుకోవాలి. వైసీపీకి ఓటమి భయం పట్టుకోవడంతో ఆ పార్టీ నేతలు సంస్కార హీనంగా పిచ్చి కూతలు కూస్తున్నారు. అసత్యాలు మాట్లాడుతున్న వైసీపీ నేతలను రాష్ట్ర ప్రజానీకం విశ్వసించే పరిస్థితి లేదు. వైసీపీలోని కాపు నేతలను జనసేన నేతలు ఏనాడూ తూలనాడి మాట్లాడలేదు. కాపుకుల నాయకులుగా వ్యవహరిస్తున్న కొందరు జగన్ మోచేతి నీళ్ళు తాగుతూ సొంత కాపు జాతినే విమర్శించడం దారుణం. తాడేపల్లి దిశానిర్దేశంలో వైసీపీలోని కొందరు కాపులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తూ కొందరు సిఎం మెప్పు పొందేందుకు తహతహ లాడుతున్నారు. కాపు జాతి మొత్తం పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని విశ్వశిస్తున్నారు. కేంద్రం ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ప్రకటించిన 10 శాతం ఈబీసీ రిజర్వేషన్లలో కాపులకు 5 శాతం కేటాయిస్తామని గత టీడీపీ ప్రభుత్వం నిర్ణయించింది. వైసీపీ కాపులకు ఎటువంటి రిజర్వేషన్లు అమలు చేయకుండా వారిని నట్టేట ముంచింది. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను కాపులు గ్రహించాలి. కాపు కులంపై సమాజంలో కొందరు కుట్రపూరితంగా వ్యతిరేక భావన కల్పించారు. జనసేనాని ఆ భావనను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న కాపులను పల్లకి ఎక్కించడానికి ఆయన ప్రయత్నం. వైసీపీ వ్యతిరేక ఓటును చీలనివ్వనని పవన్ గతంలోనే స్పష్టం చేశారు. పవన్ ఆలోచనలు ప్రజలు అర్థం చేసుకోవాలి. కాపులు ఐక్యతతో ముందుకు సాగాలి. జగన్ కు ఊడిగం చేసే వైసీపీ లోని కాపు నాయకులు మాటలు అదుపులో పెట్టుకోని మాట్లాడాలి. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రజలు సహకరించాలనీ ఆయన కోరారు.

# విడుదల రజని కి మద్దతుగా మాదిగ మహాసేనలిప్రచారం



గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా సోమవారం మాదిగ మహాసేన అధ్యక్షులు కొరిటిపాటి ప్రేమ్ కుమార్ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధి నగరంపాలెం లో మాదిగల తో సమావేశం నిర్వహించారు. స్థానిక మాదిగలు అంత వైసీపీ కి సంఘీభావం తెలిపారు.. మాదిగ లంతా వైఎస్ఆర్ సీపీకే ఓటు వేసి జగన్మోహన్ రెడ్డి ని సిఎం గా మరలా గెలిపించు కావాలని మాదిగ లు అందరు అభివృద్ధి లోకి రావాలంటే జగన్మోహన్ రెడ్డి సిఎం కావాలని కోరారు.. గుంటూరు పశ్చిమ ఇప్పటి వరకు తెలుగుదేశం అడ్డా అని ఈ ఎన్నికల తరువాత వైసీపీ గడ్డ గా మారుతుంది అని దిమా వ్యక్త పరిచారు... ఈ కార్యక్రమంలో, మాదిగ మహాసేన గుంటూరు నగర అధ్యక్షులు దాసరిపల్లె విక్టర్,గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు కొదమల వినయ్ కుమార్, దర్శనపు ప్రసాద్, గుడ్డేటి జోషి, కోటేశ్వరరావు, దేవరకొండ శివ, యేండ్లురి బాబు, రెబ్బవరపు మనోహర్, నూతక్కి బాబు, జయరాం, నాగిపోగు రాజేష్,బుట్టి సురేష్, బాబురావు, మోహనరావు,తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వహించాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల పాటిస్తూ పోలింగ్ రోజు సమన్వయంతో విధులు నిర్వహించాలని గుంటూరు నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ)కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం ఏసి కాలేజిలో రెండో రోజు జరుగతున్న తూర్పు నియోజకవర్గ పిఓలు, ఏపిఓలు, మైక్రో అబ్జర్వర్లకు జరుగుతున్న శిక్షణను పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ %ఁ% ఆర్ఓ మాట్లాడుతూ, ఎన్నికల విధులను వివిధ బృందాలు సమన్వయంతో చేపడితే పోలింగ్ విజయవంతంగా జరుగుతుందని, పోలింగ్ కి సంబంధించి అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోలింగ్ కి ముందే మాక్ పోలింగ్ చేపట్టాలని, మాక్ పోలింగ్ లో అభ్యర్థుల ఏజంట్లు ఉండేలా చూడాలన్నారు. ఈవిఎం కవర్లు, స్క్రూట్నీ కవర్లు అందులో ఫైల్ చేయాల్సిన డాక్యుమెంట్లు తదితర అంశాల పై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలన్నారు. శిక్షణలో భాగంగా డెమో ఈవిఎంల కమిషనింగ్ చేయిస్తారని, పోలింగ్ రోజు ఏ సమస్య వచ్చినా తక్షణం ఉన్నతాధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు.





# వైసీపీకి ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు





- వైసీపీ ప్రభుత్వంలో పథకాలన్నీ నేరుగా ఇంటికి అందుతాయి: సీఎం వైఎస్ జగన్
- సీఎం సభకు జనసంద్రమైన మాచర్ల

మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్

వైసీపీ ప్రభుత్వం వస్తే ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు నేరుగా లంచాలు, వివక్షత,పక్షపాతం లేకుండా అందుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాచర్లలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు పార్టీల మధ్య కాదని పేదవాడికి పెత్తందారులకు మధ్య జరుగుతున్న యుద్ధం అని అన్నారు. ఈఎన్నికల్లో ఓటు వేసి వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపిస్తే మరలా పథకాలన్నీ కొనసాగుతాయని అన్నారు. టిడిపి ప్రభుత్వం వస్తే పథకాలను రద్దు చేస్తారన్నారు. చంద్రబాబు నాయుడు 2014లో ఇచ్చిన మేనిఫెస్టోను గమనిస్తే ఎన్ని పథకాలు అమలు చేశారో అర్థం అవుతుందని అన్నారు. ఇప్పుడు కూడా చంద్రబాబు నాయుడు దొంగ మేనిఫెస్టో తీసుకొచ్చి ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం లో 2 లక్షల 70 వేల రూపాయల సంక్షేమ పథకాలను ప్రజలకు అందించమన్నారు. ఇందుకోసం 130 సార్లు బటన్ నొక్కడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 2 లక్షల 31వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. వారిలో 1,35,000 ఉద్యోగాలు సచివాలయాల ద్వారా ఇచ్చామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో లా నేస్తం, తోడు, అక్క చెల్లెమ్మలకు ఆసరా,చేయూత అదేవిధంగా వాహన మిత్ర ఇచ్చామన్నారు. నాడు నేడు ద్వారా ప్రతి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తయారు చేశామన్నారు. అందులో భాగంగా పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన,మూడో తరగతి నుండి టోఫెల్ క్లాసులు, బైలింగ్ వెల్ టెస్ట్ బుక్స్,ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్లు అందజేయడం జరిగిందని అన్నారు. అమ్మ ఒడి,విద్యా దీవెన, వసతి దీవెన, పథకాలను అందించామన్నారు. మహిళల సాధికారతకు ఆసరా,సున్నా వడ్డీ రుణాలు, చేయూత,కాపు నేస్తం వంటి పథకాలు ఇచ్చామన్నారు. వైసిపి మేనిఫెస్టో బైబిల్,ఖురాన్ భగవద్గీత తో సమానం అని అన్నారు. ఈనెల 13 జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మాచర్ల నియోజకవర్గ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలన్నారు. 59 నెలల్లో గత ప్రభుత్వాలు చేయనంత అభివృద్ధి ఈ ప్రభుత్వంలో చేశామన్నారు. ప్రజలంతా క్షేమంగా ఉండాలంటే వైసిపికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. చంద్రబాబు నాయుడుకు ఓటేస్తే రాష్ట్రం అదో గతి పాలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ ప్రముఖులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పల్లె గుండెల నిండా... వైసీపీ జెండా అంబటి

- ఊరంతా కదిలి వచ్చినట్టు..
- అంబటి ప్రచారంలో జన సందోహం
- తెదేపా కంచుకోటల్లోనూ వైఎస్సార్ సీపీకి సంక్షేమఆదరణ
- నార్నెపాడు, పలుదేవర్లపాడు, లంకెలకూరపాడు గ్రామాలలో అంబటి ప్రచారం





సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్

గత ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసినా, గ్లాస్ గుర్తుకు ఓటు వేసినా, ఏ పార్టీకి ఓటు వేసినా వివక్షత లేకుండా జగన్మోహన్ రెడ్డి సంక్షేమాన్ని అందించడంతో పల్లె గుండెల నిండా వైసీపీ జెండానే రెపరెపలాడుతోంది.. పారదర్శక సంక్షేమానికి జేజేలు పలుకుతోంది. ఊరు ఊరంతా కదిలి వచ్చినట్టు అంబటికి ప్రచారంలో జననీరాజనం పలుకుతోంది. తెదేపా కంచుకోటల్లోనూ వైయస్సార్సీపీకి పెరిగిన ప్రజాధరణ ప్రతిపక్షాల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు, నియోజకవర్గం వైయస్సార్ సిపి అభ్యర్థి అంబటి రాంబాబు ముప్పాళ్ళ మండల పరిధిలోని నార్నెపాడు ,పలుదేవర్లపాడు, లంకెల కూరపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలివచ్చి అంబటికి స్వాగతం పలుకారు. మహిళలు ఎదురేగి హారతులిచ్చారు. గుమ్మడికాయలతో దిష్టి తీసారు.. పసి పిల్లలను సైతం చంకన ఎత్తుకొని జండాలు చేతబూని అంబటితో కలిసి ప్రచారరథం వెంట పరుగుల ెడుతున్నారు. ముందుగా ఆయన పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. ప్రధాన వీధుల్లో ప్రచార రథం పై పర్యటించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోని గేమ్ చేంజర్ గా మారిందని వివరించారు. కూటమి ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలు విశ్వసించడం లేదన్నారు అందుకు చంద్రబాబునాయుడు చరిత్ర కారణమన్నారు. 2014లో ఇచ్చిన ఏ హామీని అమలు చేయని చంద్రబాబు నాయుడు మళ్లీ కొట్టాల పని అధికారం పేజి ఎక్కించుకోవాలని చూస్తున్నారన్నారు విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన జగనన్న గెలిపించాలని అభ్యర్థించారు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి సత్తెనపల్లిలో నన్ను పార్లమెంట్ కి అనిల్ కుమార్ యాదవ్ను పంపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నక్క శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వైయస్సార్సీపీ అనుబంధ సంఘాల బాధ్యులు, క్రియాశీలక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు .

# సిద్ధం సభకు భారీగా తరలిన వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు





విజయపురిసౌత్, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గం లోని మాచర్ల నందు జరుగు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభకు విజయపురి సౌత్ నుండి మాచర్ల ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామం నుండి 60 టాటా సుమోలలో 600 మంది వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా తరలి వెళ్లారు, ఎన్నికల ప్రచారంలో భాగంగా మాచర్ల వస్తున్న జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభకు జగన్మోహన్ రెడ్డి పై అభిమానంతో తనను చూడాలని కోరికతో, తన మాటలు విని ఈ సభను విజయవంతం చేసి ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించాలని ఉత్సాహంతో ముందుగా గ్రామం మొత్తం జై జగన్, జై పి.ఆర్.కె అనే నినాదాలు చేసుకుంటూ గ్రామ మొత్తం ర్యాలీ నిర్వహించి. మాచర్ల తరలి వెళ్లారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, తంగిరాల రామిరెడ్డి, జిఎండి భాష, సంతవరపు లక్ష్మ నారాయణ, ఎరువ రామకృష్ణారెడ్డి, ధర్మవరపు సుబ్రహ్మణ్యం, అరవపల్లి సుమన్, సునీల్ ఎస్కే మస్తాన్ లాకా వెంకటరమణ మట్టపల్లి బ్రహ్మం బి రమేష్, అన్నపురెడ్డి నారి, కారే ముసలయ్య, మైలపల్లి పూరి జగన్నాథ్, ఆనంద్, భూలోక, మళ్లీ శీను, ఇ సత్యనారాయణ, అడ్డూరి రాజు,భరత్, మురళి, షేక్ రషీద్, బి కుమార్, కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

**చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ....**

కారంపూడి మేజర్ న్యూస్ మండల కేంద్రమైన కారంపూడిలోని టూ టౌన్ ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్ నుండి యువజన విభాగం మండల అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మాచర్లలో జరిగిన సిఎం సభకు భారీగా తరలివెళ్లారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మాచర్ల వస్తున్నా జగన్ మోహన్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలనే ఉద్దేశంతోనే వైసీపీ నాయకులు భారీగా తరలి వెళ్లినట్లు తెలుస్తుంది. వాహనాలు బయలుదేరే సమయంలో జై జగన్, జై పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి నినాదాలు చేసుకుంటూ మాచర్ల బయలుదేరివెళ్లారు. ఈ కార్యక్రమంలో పొందుగుల. శ్రీను, గుండెబోయిన. దినకర్, చిలుకూరి. రవీంద్రరెడ్డి, గుండెబోయిన. శివ, మలపాటి. వెంకటేశ్వర్లు, కాలే. రాంబాబు, మర్రి. శేషయ్య, మైలా. ఆనందరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పల్లెల్లో సంక్షేమం చూడండి పరుగులు పెడుతున్న అభివృద్ధి చూడండి

- ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- 75 త్యాళ్లూరులో భారీ జనసందోహం మధ్య ఎన్నికల ప్రచారం



పెదకూరపాడు మేజర్ న్యూస్

గత ఐదేళ్లలో పెదకూరపాడు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి.. అందిన సంక్షేమం చూడాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెదకూరపాడు మండలం 75 త్యాళ్లూరులో ఎమ్మెల్యే పర్యటించారు. భారీగా తరలివచ్చిన జనసందోహం.. ఆయనకు ఘనస్వాగతం పలికింది. అడుగడుగునా పూలు చల్లుతూ.. మహిళలు హారతులు పడుతూ ఆత్మీయ స్వాగతం పలికారు. గ్రామంలో ప్రచార రథంపై పర్యటించిన ఎమ్మెల్యే అందరికీ అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. 75 త్యాళ్లూరులో జరిగిన అభివృద్ధిని, అందిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. గ్రామంలోసుమారు 40 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం అందించినట్టు వివరించారు. గ్రామంలో సుమారు రూ.1.57 కోట్లతో సిమెంట్ రోడ్లు నిర్మించామన్నారు. నాడు నేడు ద్వారా రూ.3 కోట్లకు పైగా ఖర్చు చేసి పాఠశాలల రూపురేఖలు మార్చామన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడంలో సఫలమయ్యామన్నారు. సీఎం జగన్ పాలనలో అందరికీ మంచి చేశాం కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వచ్చిన ఓట్లు అడుగుతున్నామన్నారు. టీడీపీ నేతలు వారి పాలనలో ఏం మంచి చేశారో చెప్పి ఓట్లు అడగాలని సూచించారు. 27 కోట్లతో ఆస్పత్రులు బాగు చేశామన్నారు. టీడీపీ హయాంలో ఒక్క ఆస్పత్రి బాగు చేశారా.. ఒక్క స్కూల్ బాగు చేశారా అని ప్రశ్నించారు. 2014లో పొత్తులు, బూటకపు హామీలతో ప్రజలను మోసంచేసిన చంద్రబాబు.. మళ్లీ అదే కుట్రమార్గంలో వస్తున్నారన్నారు. అలాంటి వారికి ఓటు వేస్తే.. పెత్తందార్ల పాలనతో పేదలు ఇబ్బందులు పడతారన్నారు. పేదల పక్షాన నిలబడి మేలు చేస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలు అండగా నిల వాల్సిన సమయం వచ్చిందన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ఐదేళ్లలో తాను చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమం చూసి మరోసారి తనను, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ని గెలిపించాలని కోరారు.



# వి బి ఎస్ కేంద్రాల్లో ముగిసిన బైబిల్ స్కూల్ తరగతులు






వినుకొండ, మేజర్‌న్యూస్

ఇమ్మానుయేలు తెలుగు బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో పట్టణానికి చుట్టుపక్కల ఉన్న 25 గ్రామాలలోని వి.బి.ఎస్ కేంద్రాలలో విరామ బైబిల్ స్కూల్ తరగతులు నిర్వహించారు.మే 1న ప్రారంభించిన వి.బీ.ఎస్ క్లాసులు 5వ తేదీ వరకు నిర్వహించి 6వ రోజు అయిన సోమవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈపరిచర్య కొరకు సంఘాల నుండి 130 మంది టీచర్లు,హెల్పర్లు, వాలంటీర్లు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.పిల్లలు ఏసుప్రభు నామమున మంచి కథలు,ఆటలు,స్కిట్స్,బైబిల్ కంఠస్థ వాక్యాలు ఏర్పాటు చేసి దాదాపుగా 25 కేంద్రాలు తో 1800 మంది పిల్లలకు తర్ఫీదునిచ్చి 5 రోజులు మంచి ఫీడింగ్ 6 వ రోజు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎంతో ఆహ్లాదభరితంగా,ఆశీర్వాదకరంగా జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ కాపరి రెండవ పత్రా ఫిలిప్,లిడియా ఫిలిప్,పాస్టరమ్మ ,చర్చి ప్రెసిడెంట్ సురభి,జోసెఫ్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ కాల్వ సుందరరాజు,సెక్రటరి బేతం గాబ్రియేల్ మోజెస్,జాయింట్ సెక్రటరీ పందుల న్యూటన్ ప్రసంగి,ట్రెజరర్ నేలపట్ల,శ్యామ్ వర ప్రసాద్,కమిటీ సభ్యులు బొమ్మి,కోటేశ్వరరావు,కంభంపాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో వైసీపీని ఖాళీ చేస్తున్న జనసేన





వినుకొండ, మేజర్‌న్యూస్

నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి సుమారు 300 మంది వైసిపి పార్టీని వీడి సోమవారం జనసేన పార్టీలో చేరడం జరిగింది.నూజెండ్ల మండలం ముక్కేలపాడు,శావల్యాపురం మండలం కనుమల్లపూడి,వినుకొండ మండలం విట్టన్ రాజు పల్లి గ్రామాల నుండి కొంజేటి నాగ శ్రీను రాయల్ ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి.నూజెండ్ల మం డలం మొక్కలపాడు గ్రామానికి చెందిన వైసీపీ సర్ప ంచ్ శింగంశెట్టి ప్రసాద్, ఎంపీటీసీ చంద్ర రామ కృష్ణ,వైస్ ప్రెసిడెంట్ శివాజీ క్రిష్ణమూర్తి,విద్యా కమిటి ఛైర్మెన్మాలేపటి రామాంజినేయులులు చేరిన వారిలో ఉన్నారు. వీరందరికీ ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు జనసేన కండువా కప్పి వారిని సాదరంగా ఆహ్వానిం చారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వినుకొండ నియోజ కవర్గ ఉమ్మడి అభ్యర్థి జీవి ఆంజనేయులు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ నియోజ కవర్గంలో జనసేన పార్టీ బలమైన శక్తిగా తయారైం దన్నారు.నావిజయం కోసం నిరంతరం శ్రమిస్తున్న సోదరుడు నాగశ్రీను రాయల్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# వైసీపీ ప్రభుత్వానికి గద్దె దించాలి: వీరయ్య





నూజెండ్ల, మేజర్‌న్యూస్

ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు పడిన కష్టాలు అన్నీ ఇ న్నీ కావని దుర్మార్గాలు, అరాచకాలు, అవినీతి ఎక్కువైనాయని, వైసీపీ ప్రభుత్వాన్ని దించేందుకు రాష్ట్రంలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు ఎండ్లూరి వీరయ్య అన్నారు.బీజేపీ–టీడీపీ–జనసేన కూటమి తరుపున వినుకొండ అసెంబ్లీ అభ్యర్థిగా జీవీ ఆంజనేయులు మరియు నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని రేమిడిచర్ల, బొల్లాపల్లి గ్రామాల్లో బిజెపి నాయకులు ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండ్లూరి వీరయ్య మాట్లాడుతూ జరుగునున్న సార్వత్రిక"ఎన్నికలలో టిడిపి పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు తెలియజేశారు.టీడీపీ పార్టీ ప్రవేశపెట్టిన బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి ఇంటిలో చదువుకునే ప్రతి ఒక్కరికి రూ.15 వేలు చొప్పున, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తదితర పథకాలను ఇంటింటా తిరిగి ప్రజలకు వివరిస్తూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. కరపత్రాలను ఇంటింట పంపిణీ చేశారు.రాష్ట్రం అభివృద్ధి చెందాల ంటే టిడిపి పార్టీతోనే అభివృద్ధి చెందుతుందని అందు వలన ప్రతి ఒక్కరు టిడిపి పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు గట్టుపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యుడు యాదాల అనీల్ కుమార్, నూజండ్ల మండల అధ్యక్షుడు పగడాల లక్ష్మీనారాయణ, ఈపూరు మండలాధ్యక్షుడు వేమా ఏడుకొండలు కార్యకర్తలు పాల్గొన్నారు.





# జనం బటన్ నొక్కితే...జగన్ కు జ్వరం రావాలి: యరపతినేని





- మోసకారి జగన్ కు ఓటుతో బుద్ధి చెప్పండి
- వైసిపి పాలనలో రాష్ట్రం సర్వనాశనం
- రాష్ట్రంలో సైకిల్ ప్రభంజనం ఖాయం
- సంక్షేమాభివృద్ధే కూటమి లక్ష్యం
- నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

గురజాల, మేజర్‌న్యూస్ : రానున్న ఎన్నికలలో జనం కూటమి అభ్యర్థుల గుర్తులపై బటన్ నొక్కితే జగన్ కు జ్వరం రావాలని తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం సాయంత్రం గురజాల నగర పంచాయతీ పరిధిలోని జంగమహేశ్వరం, మండలంలోని చర్లగుడిపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి వీధిలో యరపతినేని ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి తెలుగు దేశం పార్టీ కూటమీ అధికారంలోకి వస్తే ప్రజలకు జరిగే అభివృద్ధి,సంక్షేమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి వర్గాన్ని మోసం చేసిన జగన్మోహన్ రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని, వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయిందని, వైసిపి నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని అన్నారు. కూటమి మేనిఫెస్టో తోనే రాష్ట్ర అభివృద్ధితోపాటు అన్ని రంగాల అభివృద్ధి చెందుతాయని, వైసిపి పాలనలో రాష్ట్ర 50 ఏళ్ల వెనక్కి వెళ్లిందని, వృత్తి, వ్యాపారాలతో పాటు విద్యార్థులు, నిరుద్యోగులు సైతం అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి విజినరీ ఉన్న చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, మోదీల ఐక్యతతో రాష్ట్రంలో ఎన్నో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ధీమా వ్యక్తం చేశారు. అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చి వైసీపీ నాయకులు అరాచకాలు చేసి అభివృద్ధిని మరిచారని ఎద్దేవా చేశారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్ అమలు చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రాగానే గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మరింత మంచి చేయబోతున్నామని, గురజాల మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దనమే తమ లక్ష్యం అని, రాబోయే 6 రోజులు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి నన్ను, ఎంపీ అభ్యర్థి లావుశ్రీకృష్ణదేవరాయలను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రార్థించారు. గెలిచిన తర్వాత ఐదు సంవత్సరాలు ప్రజ లకు అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటికం అంకారావు, తెలుగుదేశం పార్టీ గురజాల మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ పులుకూరి కాంతారావు, అడపా శ్రీనివాసరావు, నలబోతుల రామాంజునేయులు తదితరులు పాల్గొన్నారు.



## జీవి గెలుపు ప్రతి ఒక్కరు కృషి చేయాలి మక్కెన మల్లికా ర్జునరావు

నూజెండ్ల, మేజర్‌న్యూస్

మండలంలోని చెరుకుంపాలెం గ్రామంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా టీడీపీ-జనసేన-బీజేపీ అభ్యర్థి జీవీ ఆంజనేయులు విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికా ర్జునరావు, జీవీ ఆంజనేయులు తనయుడు గోనుగుంట్ల హరీష్ తోపాటు మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ న్యాయవాది వ్యాఖ్యలు హేయం



వినుకొండ, మేజర్‌న్యూస్

వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నామినేషన్ తిరస్కరణ ఫిర్యాదు పై వైసిపి న్యాయవాది ఎంఎన్ ప్రసాద్ వ్యాఖ్యలు హేయమైనవనీ ప్రముఖ న్యాయవాది కావూరి గోపీనాథ్ ఖండించారు.స్థానిక టిడిపి కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బ్రహ్మనాయుడు గత నామినేషన్ల ప్రమాణ పత్రాల్లో ఉన్న సాక్షాలు ఆధారంగా ఆయన నామినేషన్ తిరస్కరించాలని ఎన్నికల అధికారికి తాము ఫిర్యాదు చేస్తే దానిపై వైసిపి లీగల్ సెల్ న్యాయవాది ఎంన్. ప్రసాద్ మా వెనక కుప్పకుండా భూముల పెత్తందారులు ఉన్నారని విమర్శించడం తన దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. 2009 పిఆర్పి నుండి పోటీ చేసిన బ్రహ్మనాయుడు తన నామినేషన్ ప్రమాణ పత్రంలో డిగ్రీ చదివానని, అలాగే 2014లో పెదకూరపాడు నుండి పోటీ చేస్తూ తన నామినేషన్ ప్రమాణ పత్రంలో డిగ్రీ చదివినట్టుగా, 2019లో వినుకొండ నుండి పోటీ చేస్తూ నేను నిరక్షరాశిని అంటూ ప్రమాణ పత్రంలో బహిర్గతం చేయగా, నామినేషన్ ప్రమాణ పత్రాల్లో ఉన్న సాక్షాలు ఆధారంగా తాము ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. నామినేషన్ ప్రక్రియలో జరిగిన వాస్తవాలను ప్రస్తావించకుండా వైసిపి న్యాయవాది బుకాయిస్తూ కొప్పుకొండ చెరువు అంశాన్ని తీసుకురావడం హాస్యాస్పదం అన్నారు. కొప్పుకొండ చెరువులపై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విచారణ కమిటీని వేసి వాటిలో 4.16 ఎకరాలు దేవాదాయ, మరో 4.10 ఎకరాలు కుంట భూమి ఉన్నట్లు తేల్చడం జరిగిందన్నారు. స్వార్థ ప్రయోజనాలకు ఎదుటివారిపై తప్పుడు విమర్శలు చేయడం తగదన్నారు. మరో ప్రముఖ న్యాయవాది సైదారావు మాట్లాడుతూ పట్టణంలోని రామలింగేశ్వర స్వామి కొండకు ఘాట్ రోడ్డు తాను వేయించానని బొల్లా బ్రహ్మనాయుడు అసత్య ప్రచారాలు చేయడం దౌర్భాగ్యం అన్నారు. ఘాట్ రోడ్డు నిర్మాణానికి సంకల్పించింది అమ్మ ట్రస్ట్, కాశి నాయన ఆశ్రమ నిర్వాహకులని, కమిటీగా తాము ఏర్పడి ప్రజల నుండి 70 లక్షలు విరాళాలు వసూలు చేసి గతంలో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. ఘాట్ రోడ్డుకు నాడు లక్ష రూపాయలు విరాళం ఇస్తానని చెప్పిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఎగ్గొట్టారు అన్నారు. అధికారంలోకి రాగానే ఘాట్ రోడ్డు కమిటీ నుండి బలవంతంగా స్వాధీనం చేసుకొని, ప్రజలు రోడ్డు నిర్మాణానికి విరాళాలు ఇవ్వనవసరం లేదు ప్రభుత్వం చేస్తుందని చెప్పి వెంకుపాలెం పరిధిలో ఉపాధి హామీ పనులు కింద అనధికారికంగా పెట్టి కోట్ల రూపాయల నిధులు ఎమ్మెల్యే తీసుకొని ఘాట్ రోడ్డు నిర్మాణాన్ని తన సొంత నిధులతో చేసినట్టుగా ప్రచారం చేసుకోవడానికి పట్టణ ప్రజలు గమనించారన్నారు. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు సీనియర్ న్యాయవాది శ్రీనివాసరావును వైసీపీ లీగల్ సెల్ న్యాయవాది తన స్వార్థం కోసం అనేక రకాలుగా ఇబ్బంది పెట్టడం పెట్టడం అందరికీ అవగతమే అన్నారు. పట్టణ పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తానని పట్టణానికి 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న తన సొంత భూములను ప్రభుత్వానికి ఎకరం 18 లక్షలు చొప్పున అమ్మి జగనన్న కాలనీలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి మోసం చేయడం జరిగింది అన్నారు. పేదలకు ఇల్లు ఇచ్చేందుకు జిబి ఆంజనేయులు టిట్కో ఇల్లు 90 శాతం పూర్తి చేస్తే ఐదేళ్ల వైసిపి పాలనలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు 10% ఇల్లు పూర్తి చేయకుండా పేదలకు అన్యాయం చేశారన్నారు. అభివృద్ధి చేయటం చేతకాని ఎమ్మెల్యే సంస్కారహీనంగా బూతులు తిట్టడం, అసభ్యకర పదజాలంతో దూషించ దాన్ని ప్రజలు ఛీదరించుకుంటున్నారనీ అన్నారు. జీవి ఆంజనేయులు సిసి రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు ఇలా ఎన్నో మౌలిక వసతులు ప్రజలకు కల్పించి అభివృద్ధి చేశారని వివరించారు. వినకొండను ఎవరు అభివృద్ధి చేశారో, అధికారం అడ్డం పెట్టుకొని అహంకారంతో ప్రజలపై ఎవరు పెత్తనం చేశారో ప్రజలు గ్రహించారన్నారు. ఈనెల 13వ తేదీ జరుగు ఎన్నికల్లో అహంకారానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సమావేశంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# అమరావతిలో ప్రవీణ్ ఎన్నికల ప్రచారంలో
# తెలుగు తమ్ముళ్ల సందడి



పెదకూరపాడు మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల తేదీ దగ్గర పడేకొద్దీ ప్రచారం చివరి దశకు చేరుకుంటోంది. ఈ క్రమంలో తేదేపా కూటమి పార్టీ శ్రేణుల్లో రోజు రోజుకీ ఉత్సాహం తారా స్థాయికి చేరుకుంటోంది. నాలుగు పర్యాయాలు బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం విజయం సాధించకపోవడంతో ఈ సారి ఎలాగైనా? భారీ మెజారిటీతో తెలుగు దేశం కూటమి విజయం సాధించాలనే పట్టుదలతో ఇటు నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో తమదైన శైలిలో దూసుకుపోతున్నారు. ప్రతి ఒక్కరినీ సైకిల్ గుర్తుకి ఓటెయ్యాలని సైకిల్ గుర్తుకి ఓటేస్తే, తద్వారా భవిష్యత్తులో జరిగే ప్రయోజనాల గురించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. యువకులే కాకుండా, వృద్ధులు, మహిళలు కూడా భాష్యం ప్రవీణ్ కి తమ మద్ధతును తెలుపుతూ ఎండను సైతం లెక్క చెయ్యకుండా రోడ్లపైకొచ్చి ప్రచార కార్యక్రమంలో పాల్గొంటూ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారు. అదే విధంగా పెదకూరపాడు నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ తాను గెలిస్తే, నియోజకవర్గాన్ని ఏవిధంగా అభివృద్ధి చేస్తానన్న విషయాన్ని ప్రజలకు చెప్తూ, ప్రత్యర్థులపై విమర్శలు చేయకుండా ప్రజాప్రయోజన రాజకీయాలే ముఖ్యమని అభి



వృద్ధి కోసమే మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, పారదర్శక పాలనే లక్ష్యంగా, పెదకూరపాడును ప్రగతి మార్గంలో నడిపించేందుకు తానేం చేస్తానో చెప్తూ ప్రచారంలో వినూత్న ఒరవడికి తన దైన శైలిలో శ్రీకారం చుట్టారు, భాష్యం ప్రవీణ్, ఒక సామాజిక కార్యకర్తగా ప్రజలతో ప్రత్యేక అనుబంధం కలిగిన వ్యక్తిగా, పలు సేవా కార్యక్రమాలతో పదేళ్లుగా ప్రజల మధ్యనే ఉంటూ నిరుపేదలకు ఆకలి, దప్పికలను తీరుస్తూ కష్టమంటే నేనున్నానంటూ ముందుకు వచ్చే ప్రవీణ్ కే తమ ఓటు అంటూ ప్రజలు బహిరంగంగా ముందుకు రావడం చూస్తుంటే? ప్రజలెప్పుడూ ధర్మం పక్షానే ఉంటారన్న విషయం మరోసారి పెదకూరపాడు నియోజకవర్గ విషయంలో తేటతెల్లం కాబోతుందని అర్థమవు

## టిడిపికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు

తోంది. ఇక ప్రచార విషయానికొస్తే? అమరావతిలో విస్తృత ప్రచారం చేశారు. వెళ్లిన ప్రతిచోటా ప్రజలు ప్రవీణ్ కి బ్రహ్మరథం పట్టారు, మహిళలు మంగళహారుతులిస్తూ, విజయతిలకా లను దిద్దుతూ వెళ్లిన ప్రతిచోటా ఆయనకు ఘణస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ, సూపర్ సిక్స్ పథకాల ద్వారా మహిళా సాధికారతే ధ్యేయంగా మహాశక్తి పేరిట తమ ప్రభుత్వం మహిళాభివృద్ధికి చేపట్టబోయే కార్యాచరణ గురించి వివరించారు. స్థానిక సమస్యలపై ఆయన మాట్లాడుతూ తాగునీరు, వీధిలైట్లు, మురుగు కాలువల ప్రక్షాళన, దోమల నివారణ మొదలగు సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి సమస్యను పరిష్కరించడంతో పాటు, యువత భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తమ తమ దగ్గర అన్ని ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని వేగేశన యువతలో ధైర్యాన్ని నింపారు. పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే? సైకిల్ గుర్తుకి ఓటేసి టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీలు బలపరిచిన నరేంద్ర వర్మ రాజు అనే తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను కుల మతాలకతీతంగా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో కొత్తవెలుగులు నింపుతామని భాష్యం ప్రవీణ్ ప్రజలకు హామీ ఇచ్చారు. చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలే కాకుండా ఎన్డీఏ రూపొందించిన మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో సమూలమైన మార్పులొస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సైకిల్ గుర్తుపై ఓటేసి తనను బాపట్ల ఎమ్మెల్యేగాను, అలాగే నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు నీ సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని కోరారు. పెదకూరపాడు , టీడీపి, జనసేన, బీజేపీ కార్యకర్తలు, సంకీర్ణ పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అయోమయంలో వాలంటీర్ వ్యవస్థ



పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

సార్వత్రిక ఎన్నికల సమరం సమీపిస్తున్న తరుణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక వాలంటీర్ వ్యవస్థలో అయోమయ పరిస్థితి నెలకొంది. ఎన్నికల షెడ్యూల్ కు ముందు నుండే ఎంఎల్‌ఓలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా ప్రాంత ఎమ్మెల్యేలు వాలంటీర్ వ్యవస్థ స్వచ్ఛందంగా రాజీనామా చేసి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలంటూ ఒత్తిళ్లు తీసుకురావడం జరిగింది. అందుకు అనుగుణంగా ఇప్పటికే కొందరు వాలంటీర్లు పలు కారణాల నెపంతో, తమ వాలంటీర్ విధులకు రాజీనామా చేశారు. అయితే ఎన్నికల తేదీ దగ్గరికి వస్తున్న కొద్ది కొన్ని ప్రాంతాలలోని నాయకులు రాజీనామా చేసిన వాలంటీర్లకు నగదును అందజేసి, పార్టీ గెలుపుకి కృషి చేసే విధంగా అడుగులు ముందుకు వేశారు. మరికొన్ని ప్రాంతాలలో నాయకులు వాలంటీర్లతో సమావేశాలను ఏర్పాటు చేసి, 35 సంవత్సరముల లోపు ఉన్నవారు మాత్రమే రాజీనామా చేసి పార్టీ గెలుపుకి కృషి చేయాలని, 35 సంవత్సరాలు దాటిన వారు వాలంటీర్లుగా కొనసాగాలంటూ సూచనలు చేస్తుండటంతో వాలంటీర్ వ్యవస్థ గందరగోళంలో ఉంది. ఇందుకు ఉదాహరణగా ఇటీవల ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నియోజకవర్గంలోని (రాజీనామా చేసిన, కొనసాగుతున్న) వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని, ఈ సమావేశంలో నగదు అందజేయడం జరుగుతుందని, సంబంధిత వ్యక్తులతో, నాయకులతో, ఎంఎల్‌ఓలతో వాలంటీర్లకు సమాచారాన్ని చేరవేసి, సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా వాలంటీర్లకు ఆదేశాలను జారీ చేయడం జరిగింది. సమావేశంలో భాగంగా ప్రతిపక్ష నాయకులను దూషించటం తోటే సమావేశం పూర్తిస్థాయిలో కొనసాగడం, 35 సంవత్సరాలు లోపు వారు రాజీనామా చేయాలని, 35 సంవత్సరాలు దాటిన వారు రాజీనామా చేయవద్దని స్వయంగా పల్నాడు లోని పలువురు ఎమ్మెల్యేలు తెలియచేశారంటూ నియోజకవర్గంలో వాలంటీర్లు అయోమయంకి గురౌతున్నారు. అంతేకాకుండా తమకు అందచేస్తానన్న నగదును అంద చేయక, రోజువారి కూలికి వెళ్తే వచ్చే 5వందల రూపాయల నగదును కూడా కోల్పోవడంతో, వాలంటీర్లు నిరుత్సాహంతో వారి వారి స్వస్థలాలకు చేసేది ఏమీ లేక తిరిగి వెళ్లారు. ఇలా ఒక నియోజకవర్గంలోనే కాకుండా మరికొన్ని నియోజకవర్గాలలో కూడా వాలంటీర్లు ఇటువంటి చేదు అనుభవాన్ని ఎదుర్కొంటున్నారని, ఆయా ప్రాంత ప్రజలు గుసగుసలాడుకుంటుండటం గమనార్హం. ఏది ఏమైనా వాలంటరీ వ్యవస్థ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నష్టపోయారే తప్ప ఒరిగిందేమీ లేదని పలువురు అంటుండగా, అయోమయ స్థితిలోకి చేరింది అనడానికి ఏమాత్రం సంకోచించాల్సిన లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## టిడిపిలోకి భారీ వలసలు



వినుకొండ మేజర్ న్యూస్: మండలం లోని ఉప్పరపాలెం గ్రామం నుండి వైసీపీని వీడి టీడీపీ లోకి సోమవారం 20 కుటుంబాలు చేరాయి. వీరందరినీ వినుకొండ నియోజకవర్గ టిడిపి – జనసేన – బిజెపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్బంగా జీవి మాట్టడుతూ అభివృద్ధిని చూసి నియోజకవర్గంలోని అనేక కుటుంబాలుతెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారని,నన్ను నమ్మి పార్టీ లోకి వచ్చిన వారికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలుపే ధ్యేయంగా బొల్లా ప్రచారం





ఈపూరు మేజర్‌న్యూస్: మండలంలోని బోడపూడి వారి పాలెం, కొండ్రముట్ల,కొచర్ల గ్రామాలలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ, ప్రజలను ఉద్దేశించి పూర్తిస్థాయిలోసంక్షేమ పథకాలు అందాలన్నా, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న మరల వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. వారితో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి రాగానే ల్యాండ్ టైటిలింగ్ రద్దు

## తాడికొండ, ఫిరంగిపురం మండలాల పర్యటనలో పెమ్మసాని



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో
'ప్రజల ఆస్తుల దస్తావేజులు ప్రభుత్వం దగ్గర ఎందుకు ఉంచాలి. ఒరిజినల్ దస్తావేజులు ప్రభుత్వం దగ్గర నుంచి ప్రజలు జిరాక్స్ కాగితాలతో లావాదేవీలు ఎలా జరుపుతారు. తమ ఆస్తులు ఉన్నాయో! ఊడాయో! ప్రభుత్వం దయతలిస్తే గాని ప్రజలు తెలుసుకోలేని పరిస్థితి రాదని గ్యారెంటీ ఏంటి?' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ ఫేమస్ అని చంద్రశేఖర్ గారు ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాడికొండ నియోజకవర్గ పర్యటనను పెమ్మసాని నిర్వహించారు. పర్యటనలో భాగంగా ముందుగా తాడికొండ మండలం మోతడక, నిడుముక్కల, బడే పురం గ్రామాల్లో, అనంతరం ఫిరంగిపురం మండలంలోని 113 తాళ్లూరు, ఎర్రగుంట్ల పాడు, బేతపూడి గుండాలపాడు పొనుగుపాడు గ్రామాల్లో అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ గారితో కలిసి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ... మన ఇంట్లో మనకు సంబంధించిన ఆస్తుల డాక్యుమెంట్లు ఉంటేనే భయం భయంగా గడుపుతాం. అలాంటిది సొంత ఆస్తుల దస్తావేజులు ప్రభుత్వం చేతులో పెట్టి జిరాక్స్ కాపీలు మాత్రం మనవద్ద పెట్టుకొని ఎలా ధైర్యంగా ఉండగలం? ప్రజలారా ఒకటే చెబుతున్నాను ఈ నెల రోజులు ఎవరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవద్దు. టిడిపి ప్రభుత్వం రాగానే ఈ చట్టాన్ని రద్దు చేస్తాం. కచ్చితంగా ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తాం. ప్రజలు ఓట్లేసే ముందు ఒకసారి ఆలోచించండి. మీరు నిలబడ్డ రోడ్లు ఎవరు నిర్మింప చేశారో గుర్తు చేసుకోండి. 2014-19 మధ్యలో టీడీపీ ప్రభుత్వం వేసిన రోడ్లు తప్ప వైసిపి ప్రభుత్వం ఒక్క రోడ్డు కూడా వేయలేదు. మీలో ఎంతోమంది యువకులు చదువులు పూర్తి చేసుకుని బయటికి వస్తున్నారు. కానీ అలా వచ్చిన వారికి ఉద్యోగాలు దొరుకుతున్నాయా లేదా? ఒకసారి ఆలోచించుకోండి. పనిచేసే వారికి డిమాండ్ పెరిగితే రోజుకు రూ. 500-1000లు కంటే ఎక్కువే ఆదాయం రావచ్చు. అప్పుడే మీరు సామాన్య స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదగడానికి అవకాశాలు మెరుగవుతాయి. ఉదయం పూట సంక్షేమం డబ్బులు చేతిలో పెట్టి, సాయంత్రానికి కల్తీ మద్యం పేరిట అంతకు రెట్టింపు సొమ్మును జగన్ ప్రభుత్వం, నాయకులు లాక్కుంటున్నారు. అదేమని ప్రశ్నిస్తే ఆ బ్రాండ్ లు టిడిపి హయాంలో రిజిస్టర్ అయ్యాయి అంటారు. టిడిపి టైంలో రిజిస్టర్ అయ్యుంటే కల్తీ మద్యం పై అప్పట్లో జగన్ అండ్ కో ఎందుకు ప్రశ్నించలేదు? అని అడుగుతున్నాను. రాజధాని ప్రాంతంలో వేల ఎకరాలు ప్రభుత్వానికి అప్పజెప్పినా ఒక్క రూపాయి అవినీతి లేకుండా శ్రావణ్ కుమార్ పని చేశారు.
లి సుచరిత గారికి పేరుకు మాత్రమే హెూం మంత్రి పదవి ఇచ్చారు తప్ప, అధికారం మొత్తం సజ్జల చేతుల్లోనే ఉంది. ఆమె కుటుంబం మొత్తం కలెక్షన్ల మీదే దృష్టి పెట్టారు తప్ప ప్రజా సంక్షేమం గురించి ఏ రోజు పట్టించుకోలేదు. కానీ శ్రావణ్ కుమార్ గారు ఆయన కుటుంబం ఎప్పుడూ అవినీతికి పాల్పడలేదు. రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలవబోతోంది. ఇదే వాస్తవం. అనవసరంగా మునిగిపోయే పడవకు ఓటు వేసి మీ ఓట్లను మురిగిపోయేలా చేసుకోవద్దు. బాబుతో మేము పేదలకు ఇళ్ళు నిర్మింపజేసి ఇవ్వడం గురించి మాట్లాడాము. మీ ఓట్లు టిడిపికి వేసి గెలిపించండి. ప్రజల ఇంటి సమస్యలు తీర్చే బాధ్యత మేము తీసుకుంటాం. తెనాలి శ్రావణ్ కుమార్: మద్యం తాగితే నష్టం జరుగుతుందని నియోజకవర్గంలో తొలుత నేనే చెప్పాను. మహిళలతో కలిసి వెళ్లి మద్యం షాపులు కూడా మూయించాను. ఇప్పటికైనా మద్యం మాని మీ ఆరోగ్యాలు కుదుటపరచుకోండి. ఎన్నికల తరువాత ఐఏఎస్ అధికారులతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేయించి నియోజక వర్గ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తాను. వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయించి, ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తాం. ఈ పర్యటనలో గుంటూరు నగర టిడిపి అధ్యక్షుడు డేగల ప్రభాకర్, బీసీ నాయకులు నిమ్మల శేషయ్య, మైనారిటీ నాయకులు సయ్యద్ ముజీబ్, తాడికొండ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బేతపూడి విజయ్ శేఖర్ తదితర టిడిపి బిజెపి జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే దుష్ప్రచారాలు

**-లాండ్ టైట్లింగ్ చట్టం అద్భుతమంటూ అసెంబ్లీలో పొగిడిన టీడీపీ నేత పయ్యావుల కేశవ్**

**-ఎన్నికల సమయంలో కావాలని విషం**

**రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని**



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో
ఎన్నికల్లో ఓటమి భయంతోనే టీడీపీ లాండ్ టైటిలింగ్ చట్టంపై దుష్ప్రచారాలు చేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖమంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు 21వ డివిజన్‌లో సోమవారం మనతో మన రజినమ్మ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లాండ్ టైట్లింగ్ యాక్టు ఎంతో మంచి చట్టమని, ఈ చట్టం వస్తే భూకబ్జాలకు తెర పడుతుందని ఆపార్టీ నాయకుడు పయ్యావుల కేశవ్ సాక్షాత్తూ అసెంబ్లీలో దానిని సమర్థిస్తూ మాట్లాడారని, చంద్రబాబు సొంతమీడియా ఈ టీవీలో కూడా ఆ చట్టం అద్భుతమని, ఈ చట్టం వస్తే రైతుల భూములకు భద్రత ఉంటుందని కథనం ప్రసారం చేశారని తెలిపారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో టీడీపీ ఆచట్టంపై దుష్ప్రచారం చేస్తూ, ఓటర్లను భయాందోళనలకు గురి చేస్తోందని పేర్కొన్నారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టంపై దుష్ప్రచారం చేస్తున్నందుకు ఎన్నికల కమిషన్ కూడా చంద్రబాబు, లోకేష్‌లపై కేసులు నమోదు చేసిందన్నారు. ఈ చట్టాన్ని ప్రతిపాదించింది కేంద్ర ప్రభుత్వమని, చంద్రబాబుకు దమ్ముంటే ఈ చట్టం మంచిది కాదని మోదీ ముందు చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ పై పచ్చ మీడియా ఎంత విషం చిమ్మినా, జనం గుండెల్లో నుంచి జగన్‌ను ఎవరూ తీసివేయలేరని వెల్లడించారు. వచ్చే సోమవారం జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అఖండ విజయం సాధించడం ఖాయమని అన్నారు.

### పశ్చిమలో వైసీపీ జెండా పాతుదాం: లేళ్ల అప్పిరెడ్డి

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఈఎన్నికల్లో వైసీపీ జెండా ఎగురే యటం ఖాయమని శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. ప్రజలంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. జగనన్న సంక్షేమ పథకాల ద్వారా ప్రజలంతా ఆనందంగా ఉన్నారని చెప్పారు. చంద్రబాబునాయుడు మామ మాటలను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మరని పేర్కొన్నారు. తొలుత మంత్రి రజిని 21వ డివిజన్‌లో కొండా వెంకటప్పయ్య కాలనీ 1వ లైను, 3వ లైను, యతిరాజ నగర్, వికలాంగుల కాలనీ, భానుప్రసాద్‌కాలనీ, బోయల కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట కృష్ణారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు కడప రత్నాకర్, కార్పొరేటర్ కండ్లకుంట గురవయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు అంగడి శ్రీనివాసరావు, చంద్రగిరి ధీరజ్, కొమ్మారెడ్డి నాగేశ్వరరావు, తిరుమలేశ్వర రావు, రాంబాబు, రవీంద్రనాయక్, విజయ్, గేరా రవి పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన అంతానికి ఇది మొదటి అడుగు

**కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ**




సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: ఓటమికి బయపడి దాడులకు, అరాచకాలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలని మాజీ మంత్రి కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని రఘురాం నగర్ కన్నా కార్యాలయం నందు నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు.ప్రజా పాలనకు నాంది పలికిన ప్రతి పోస్టల్ బ్యాలెట్ ఓటరుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అంబటికి ఓటమి భయం పట్టుకుంది, అందుకే ప్రతిపక్షాల మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు.అంబటి అల్లుడు ఎవరో, ఎవరికి తెలియదనీ,అంబటి అల్లుడు వ్యాఖ్యలు పూర్తిగా ఆయన వ్యక్తిగతం, ఆ వ్యాఖ్యలతో చంద్రబాబుకు కానీ, పవన్ కళ్యాణ్ కు కానీ ఎలాంటి సంబంధం లేదన్నారు. నకరికల్లు మండల తెదేపా నాయకుల మీద జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణరెడ్డిని

# అఖండ మెజారిటీతో గెలిపించండి

**ప్రజలు గెలిపిస్తే పిన్నెల్లిని ఇంకా పై స్థాయికి తీసుకెళ్తా**

**వరికపూడిశెల ప్రాజెక్ట్ త్వరగతిన పూర్తి చేపిస్తా**

**మాచర్ల మేమంతా సిద్ధం సభలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి**




కారంపూడి మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం బస్సు యాత్ర సోమవారం మాచర్లలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాల్గొని బహిరంగ సభలో ప్రశాంగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి తనకు మంచి మిత్రుడని మళ్ళీ ఎన్నికలలో మాచర్ల నియోజకవర్గ ప్రజలు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డిని ఆశీర్వాదించి అఖండ మెజారిటీతో గెలిపిస్తే రామకృష్ణరెడ్డిని ఇంకా పై స్థాయికి తీసుకెళ్తానని అంతేకాకుండా పల్నాడు ప్రజల చిరకల వాంఛ అయినా వరికపుడిశెల ప్రాజెక్ట్‌ను పిన్నెల్లి. రామకృష్ణరెడ్డితో పూర్తి చేయిస్తానని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రజలు అలోచించి ఓటు వేయాలని మళ్ళీ జగన్ ను ఆశీర్వాదిస్తే ప్రతిఒక్క పేదవాడికి ఇంటికే చేరుతాయని మేనిఫెస్టో అంతే ఓ ఖురాన్, ఒక బైబిల్ గా, ఒక పవిత్ర భగవద్గిత భావించి 2019లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేశామని ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేయడానికి టీడీపీ కూటమి ప్రయత్నిస్తుందని వారి మాటలను నమ్మొద్దు అని ఈ సందర్బంగా ముఖ్యమంత్రి జగన్ ను కోరారు. చంద్రబాబు నాయుడు ఇంటికి కేజీ బంగారం, బెంజ్ కారు ఇస్తాను అన్నా హామీలు కూడా ఇస్తారని 2014 లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటములు ఏకమై అప్పుడు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని ప్రజలు ఈ విషయాన్నీ గ్రహించాలని అయన అన్నారు. ముఖ్యమంత్రి బస్సు యాత్రలో నరసరావుపేట వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.